


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 19-10-2019 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 34 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏపీ ప్రజలకు సీఎం జగన్ శుభవార్త

# ఆరోగ్యశ్రీ కింద 'సూపర్' సేవలు

### సీఎం జగన్ మోహన్ రెడ్డి



అమరావతి : ఆరోగ్యశ్రీ పథకం కింద నవంబర్ 1 నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుల్లోని 150 ఆస్పత్రుల్లో పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించారు. వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీ ప్రక్రియ జనవరిలో మొదలు పెట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంపై శుక్రవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కంటివెలుగు, ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో అభివృద్ధి కార్యక్రమాలు, మాతా శిశుమరణాల నివారణ వంటి కీలక అంశాలపై సీఎం జగన్ సుదీర్ఘంగా చర్చించారు.

**అనారోగ్యంతో ఉన్నవారికి పెన్షన్లు..**

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు ఆరు సూత్రాలతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం మందుల తయారీ, అందుబాటులో మందుల్ని ఉంచడం, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి విశ్రాంతి సమయంలో ఆర్థిక సహాయం అందించడం, తీవ్ర వ్యాధులతో తరువాయి 2లో..

# అంగన్‌వాడీ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం

### స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వనిత



అమరావతి : అంగన్‌వాడీ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వంలో అంగన్ వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇవ్వాల్సిన పౌష్టికాహారం నాసిరకంగా ఇచ్చారు. పిల్లలకు ఇవ్వాల్సిన గుడ్లు, పౌష్టికాహారం కూడా నాసిరకంగా అందించి అవినీతికి పాల్పడ్డారు. కానీ తరువాయి 2లో..

# సచివాలయాలకు మౌలిక వసతులు కల్పించాలి

### జనవరి నుండి పూర్తి స్థాయిలో పని చేయాలి

### 50 శాతం మంది ఉద్యోగులను నియమించాలి

### పి.ఆర్.ఆర్.డి. ముఖ్య కార్యదర్శి జీ.కే.ద్వివేది






విశాఖపట్నం: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయాలు జనవరి 1 వ తేదీ నుండి పనిచేయడం మొదలుపెట్టాలని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ముఖ్య కార్యదర్శి గోపాల్ కృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, డిసెంబర్ మొదటి వారం నాటికి భవనాలతో సహా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రతి సచివాలయంలో 50 శాతం మంది ఉద్యోగులు తప్పనిసరిగా నియామకం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులను వారు రాసిన కామన్ ఎగ్జామినేషన్స్ క్యాటగిరి లో ఉన్న ఏ ఉద్యోగంలో నైనా నియమించవచ్చని చెప్పారు. విశాఖపట్నం జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తరువాయి 2లో..

# మద్యపాన నిషేధం దశలవారీ అమలు

### అక్రమ మద్యానికి చెక్‌పెడతాం

### నిఘా పెంచుతాం.. స్మగ్లింగ్ అరికడతాం

### రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు



విశాఖపట్నం: రాష్ట్రంలో మద్యపాన నిషేధం దశల వారీగా అమలు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 297 వైన్ షాపులు ప్రభుత్వ పరంగా నడుస్తున్నట్లు తెలిపారు. వీటిలో 1130 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, జిల్లాలో ఇంకా 24 వైన్ షాపులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. నాటు సారా కాయకుండా విజిలెన్స్ పెంచామని, అనకాపల్లి పరిధిలో 50 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వాలంటీర్లు మహిళా పోలీసులు సహాయంతో నిఘా పెంచుతామని, గత నాలుగు నెలల్లో 21 వేల కెజిల గంజాయి పట్టుకున్నట్లు చెప్పారు. గంజాయి స్మగ్లింగ్ అరికడతామని పేర్కొన్నారు.

జివిఎంసి పరిధిలో, మున్సిపాల్టీల లో 60 గజాల లోపు స్వంత స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించడానికి శత శాతం సబ్సిడీ తో 2.50 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు వార్డు వాలంటీర్లు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**భూ కుంభకోణం పై సిట్..**

ముఖ్యమంత్రి పాదయాత్ర లో ఇచ్చిన హామీ మేరకు సిట్ వేసినట్లు చెప్పారు. రెవిన్యూ, పోలీసు యంత్రాంగం పై నమ్మకం కలిగేలా నిస్పక్షపాతంగా నిగ్గు తేల్చుతామన్నారు. ఏ ఒక్క బాధితులు నష్టపోకుండా న్యాయంచేస్తామన్నారు. సిట్ నివేదిక మూడు నెలల్లో వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్‌డిఓ పెంచల కిశోర్, ఇఎస్‌లు దాసు, అన్నపూర్ణ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# 20న ఏపీ సెట్..

### 34,020 మంది హాజరు

### ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వెల్లడి

విశాఖపట్నం: ఈ నెల 20న ఏపీ సెట్ నిర్వహిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మీడియాకు వెల్లడించారు. యూజీసీ అనుమతితో లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదోన్నతుల కోసం ఏపీ సెట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పేపర్-1 ఉదయం 9.30 గంటల నుంచి పదిన్నర గంటల వరుకు, పేపర్-2 ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరుకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రం-1లో 50 ప్రశ్నలకు వంద మార్కులు, ప్రశ్నాపత్రం-2లో వంద ప్రశ్నలకు రెండు వందల మార్కులు ఉంటాయని వీసీ చెప్పారు. విశాఖ, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంత పురం, తిరుపతి, కడప, కర్నూలులో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రసాదరెడ్డి తెలిపారు. ఏపీ సెట్‌కు 34,020 తరువాయి 2లో..



# రహదారి ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలి : జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : రహదారి ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మంది రంలో రహదారి భద్రతపై సమావేశాన్ని నిర్వహించారు. టెక్కలి మండలం బొప్పాయి పురం వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి పనుల ద ృష్ట్యా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మధ్యస్థ (డివైడర్) రహదారుల వద్ద బ్లింకేర్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సింగుపురం చెరువు వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. పలాస నుండి గొప్పిలికి వెళ్ళే రోడ్డులో మరమ్మత్తులు చేపట్టాలని, నవభారత్ జంక్షన్ వద్ద సైనేజ్ బోర్డులను పెట్టాలన్నారు. ప్రమాద హెచ్చరిక బోర్డులను అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. గురజాడ కాలేజీ వద్ద లి యు లి టర్న్ పెంచాలని, స్టాపర్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. టెక్కలి మండలం పరశురాం పురం వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. టెక్కలి కొత్త అగ్రహారం వద్ద సైనేజీ బోర్డులను పెట్టాలన్నారు. నేషనల్ హైవేలలో లి స్టాప్ వాష్ అండ్ గో లి కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. డ్రైవర్లు నిద్రమత్తు రాకుండా వారిని ఆపడం, వారు ముఖం కడుగుకోవడానికి నీరిచ్చి వారికి నిద్రమత్తు వదిలిన అనంతరం వారిని పంపించడమే ఈ కార్యక్రమ ముఖ్య వుద్దేశ్యమని వివరించారు. గతేడాది 26 కు వున్న రహదారి ప్రమాదాలు ప్రస్తుతం 11 కు తగ్గాయని, వచ్చే ఏడాదినాటికి ప్రమాదాల శాతం సున్నాకు చేరాలని అన్నారు. ప్రజల ప్రాణాలను పరిరక్షించే బాధ్యత అధికారుల చేతిలోనే వుందని, పోలీసు, ఎన్.హెచ్.ఏ.ఐ, రోడ్డు ట్రాన్స్ పోర్టు, ఆర్.అండ్.బి. అధికారులు సంయుక్త సహకారంతో పని చేయాలని అన్నారు. జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా రూపొందించే కీలక బాధ్యత అధికారులదేనన్నారు. ఈ సమావేశానికి జిల్లా పోలీసు సూపరెంటెండెంట్ ఆర్.ఎన్.అమ్మినాయుడు, రవాణా ఉప కమీషనర్ డా.వడ్డి సుందర్, ఆర్.అండ్.బి.ఎస్.ఇ. కాంతిమతి, డిస్ట్రిక్ట్ టౌన్ ప్లానింగ్ అధికారి పి.నాయుడు, అసిస్టెంట్ సిటీ ప్లానింగ్అధికారి డి.ఎస్.వి.కుమార్,ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులు. ఎన్.హారిక ృష్ణ, డి.ఎస్పి. బి.వి.రమణమూర్తి, ట్రాఫిక్ డి.ఎస్.పి.సిహెచ్.జి.వి.ప్రసాద్, తదితర అధికారులు హాజరైనారు.

## ఎలక్రామా 2020లో
# గ్రీన్ ఎనర్జీ సాంకేతికతల ప్రదర్శన




విశాఖపట్నం : ప్రతి ఒక్కటీ ఎలక్ట్రిక్ కోసం ఒన్ స్టాప్ సొల్యూషన్ అక్టోబర్ 2019 8 ఎలక్రామా 2020 కోసం కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఈ మెగా కార్యక్రమం తమ 30వ సంవత్సరంలో మరో మారు ప్రతిష్టాత్మక మైలురాయిని స ృష్టించడానికి సిద్ధమైంది. ఈ సిరీలో మొట్టమొదటి కర్టెన్ రైజర్ అక్టోబర్ 15,2019వ తేదీన బెంగళూరులో రిట్జ్ కార్ల్ టన్ వద్ద జరి గింది. దీనిలో విద్యుత్ పరిశ్రమకు చెందిన 400 మందికి పైగా వాటాదారులు పాల్గొన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా నాలెడ్జ్ షేరింగ్ వేదికగా విద్యుత్ వాహనాలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ - (ఐఓటీ), స్టోరేజీ పరిష్కారాలు మరియు పునరుత్పాదక విద్యుత్ అంశాలను ఎలక్రామా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక విద్యుత్ శాఖ కార్యదర్శి మహేంద్ర జైన్‌లి మాట్లాడుతూ రోజు రోజుకీ విద్యుత్ వినియోగం పెరుగుతుంది. మన ముందు అతి పెద్ద సవాలుగా క్లీన్, గ్రీన్ ఎనర్జీ అందించడం నిలుస్తుందన్నారు.

ఉత్పత్తి, ట్రాన్స్ మిషన్, పంపిణీ వంటి మూడు విభాగాలలో సమర్థవంతమైన సాంకేతికతలను అభివ ృద్ధి చేయడానికి పరిశ్రమ సిద్ధమవుతుందని, ఐఈ ఈఎంఏ సభ్యులు ముందుకు వచ్చి పరిష్కా రాలు అభివృద్ధి చేయాల్సి ఉందని సూచించారు.

## నదీ పరివాహక ప్రాంతాల గృహాలకు నోటీసులు జారీ

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజక వర్గం లోని నదీ పరివాహక ప్రాంతాల్లో నిర్మనాలు చట్టరీత్యా నేరమని టౌన్ అండ్ ప్లానింగ్ శాఖ నోటీసులు జారీ చేసింది స్థానిక పేర్రి రోడ్డులో గల గృహనిర్మాణ దారులకు 30 రోజులు గడువు తో నోటీసులు జారీ చేశారు ఇకపై నిర్మాణాలు తగదని పక్క కట్టడాలు నిర్మించరాదు అని పెరుకోన్నారు ప్రకృతి వైపరీత్యాలు తోపాటు వరద పరివాహక ప్రాంతాల గా ఉండటం వల్ల పక్క కట్టడాలు నిర్మించడం సరికాదని ప్రస్తుతం నిర్మాణాలు వరకు ఆ శాఖ నోటీసులు జారీ చేసింది.

## బాధితులకు లయన్స్‌క్లబ్ వితరణ



యానాం : యానాం నియోజకవర్గంలో ఇటీవల వచ్చిన వరద లకు బాధితులకు యానాం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు వితరణ చేపట్టారు. లయన్స్ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వచ్చిన వరదులకు నష్టపోయిన బాధితులకు సాయం అందించి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా నిత్యవసర సరుకులతో పాటు దుస్తులు తదితర వస్తువులు అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కేబినెట్ కార్యదర్శి ఇండీదర్ శ్యావమ్, ట్రెజరర్ రవికుమార్, యానాం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వంకాయల నరేంద్ర, కార్యదర్శి గోపాలం, కృష్ణ, పెద్ది రెడ్డి, ఉమామహేశ్వరరావు, కాపుగంటి ఉమాశంకర్, సలాది గుప్తా తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ శ్రీ శ్రీ రాధాకృష్ణ యాదవ సేవ సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలులో భాగంగా శుక్రవారం పాత వెంకోజిపాలెంలో భారీ అన్నసమారాధన కార్యక్రమంలో నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రాంభించారు. భక్తులకు అన్న ప్రసాదం కాసేపు వడ్డించారు. అమ్మ దయతో ప్రజలు అందరు బాగుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ క ృష్ణంరాజు, మొల్లి అప్పారావు, పల్లా అప్పలరాజు,ఒమ్మి అప్పారావు, చిన్నారావు, పల్లా శ్రీను, నాయుడు, బీసీ సెల్ రత్నం, మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.**




**ఇందిరా మార్కెట్ ను బాగుపలచాలంటూ జనసేన నాయకులు రాజాన సూర్యచంద్ర ఆధ్వర్యంలో ధర్నా చేశామని విజయభాను ప్రతినిధికి తెలిపారు**

# పోలీస్‌ల సేవలు సమాజానికి కనిపించవు : జిల్లా ఎస్పీ బాపూజి



అనకాపల్లి : పట్ట పగలు మనకి చుక్కలు కనిపించవు, ఆదే విధంగా సమాజంలో పోలీస్ ల సేవలు కూడా కనిపించవు. అని జిల్లా ఎస్పీ అట్టాడ బాపూజీ అన్నారు. శుక్రవారం స్థానిక రోటరీ కల్యాణ మండపంలో పోలీసులు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు లో బాగంగా చర్చా వేదిక అనే కార్యక్రమాన్ని ఇన్చార్జి డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా రూరల్ ఎస్పీ అట్టాడ బాపూజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అట్టాడ బాబ్జి మాట్లాడుతూ..పోలీస్ శాఖ పై మీకు ఉన్నటువంటి అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఈ చర్చా వేదిక ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ శాఖలో కొంతమంది మార్పు రావాలని మారాలని అంటున్నారు అని గత పది సంవత్సరాల్లో సమాజంలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. అలాగే మధ్యాహ్నం సమయంలో ఆకాశంలో చుక్కల కనబడవు ఎందుకంటే వెలుతురు ఉంటుంది కాబట్టి రాత్రిపూట కనిపిస్తాయి అని అదే



విధంగా పోలీసు వాళ్లు చేసిన సేవలు కూడా సమాజానికి కనిపించవు అన్నారు. దీ పావళి పండుగను మీరందరూ మీ కుటుంబ సభ్యులతో జరుపు కుంటే ప్రతి ఒక్క పోలీసు ప్రజలతో దీపావళి పండుగ చేసుకుంటారు అని ఆయన అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రజల్లో చైతన్యం రావాలి పోలీసులు ఒక్కరే మార్పు తేవాలంటే అది సాధ్యం కాదు అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత తీసుకొని పోలీసులకు సహకరించిన అప్పుడే ఎటువంటి నేరాలు అయినా సునాయ సంగా అరికట్టగలం అని ఆయన అన్నారు. ఈ చర్చా వేదిక లో మాజీ మునిసిపల్ చైర్మన్ రాంజీ ఆళ్ల నాగేశ్వరరావు, కాంగ్రేగుల చందు, మరియు సీనియర్ సిటిజన్లు, యువకులు ,విద్యార్థులు, చర్చావేదికలో పాల్గొన్నారు. ఈ చర్చా వేదిక లో పట్టణ సిఐ భాస్కరరావు, ట్రాఫిక్ సిఐ ప్రసాద్, రూరల్ సిఐ నర్సింగరావు, ఎస్ఐలు చక్రధర్, రాము, రామకృష్ణ, స్వీటీ, స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీ ప్రజలకు సీఎం జగన్ శుభవార్త

సతమతం అవుతున్న వారికి ప్రతినెల పెన్షన్, కొత్తగా 108, 104 వాహనాలు కొనుగోలు, ఆస్పత్రుల అభివృద్ధి ద్వారా ఆరోగ్య రంగాన్ని బలోపేతానికి మార్గదర్శక ప్రణాళికను సీఎం జగన్ సూచించారు. డిసెంబర్ 1 నుంచి శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి కోలుకునేంత వరకూ నెలకు రూ. 5వేలు లేదా రోజుకు రూ. 225 ఆర్థిక సహాయం అందించాలని.. తీవ్ర కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారితోపాటు తలసేమియా, హీమోఫీలియా, సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10 వేల ఆర్థికం సాయం వర్తింపజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

రూ. 5వేల కేటగిరిలో మరో నాలుగు వ్యాధులు చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. బోధనాస్పత్రుల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండా, నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మందులు దొరకడం లేదన్న ఫిర్యాదు ఎక్కడా రాకూడదని స్పష్టం చేశారు. హెల్త్ సబ్‌సెంటర్లలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా వచ్చే మే నెల నుంచి ప్రారంభమవ్వాలని, ఆరోగ్యశ్రీలో డబుల్ కాంక్లియర్ ఇంప్లాంట్‌ను చేర్చాలని సీఎం జగన్ వెల్లడించారు. డిసెంబర్ 21న ఆరోగ్యశ్రీ కార్డుల జారీ, ఆస్పత్రుల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు రూ.16వేలు పెంచేలా వెంటనే జీవో జారీచేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థులకు వర్తింప చేయాలని, నెలరోజుల్లో వారికి కూడా పరీక్షలు చేయాలని పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమం మాదిరిగానే ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థుల నుంచి ఈ కార్యక్రమం మొదలు పెట్టనున్నట్టు చెప్పారు.

పక్షవాతంతో వీల్‌ఛైర్‌కు పరిమితమైన వారికి.. రెండు కాళ్లు లేక చేతులు లేని లేదా పనిచేయని స్థితిలో ఉన్నవారికి.. కండరాల క్షీణతతో పనిచేయని పరిస్థితిలో ఉన్నవారికి రూ.5వేల పించను పథకాన్ని వర్తింపు చేయాలి. వీరికి జనవరి 1 నుంచి ఈ విధానం అమలు చేయాలి. డెంగీ, సీజనల్ వ్యాధులకు ఇందులో చోటు కల్పించాలి. గిరిజన ప్రాంతాల్లో బైకుల ద్వారా వైద్యసేవలను మారుమూల ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావాలి. ప్రతి నియోజకవర్గంలో ప్రసూతి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. అన్ని కమ్యూనిటీ ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రుల అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే డిసెంబర్ 2019 నుంచి డిసెంబర్ 2020 నాటికి పూర్తి చేయాలి అని సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు.

అన్ని జాతీయ రహదారుల్లో మద్యం దుకాణాలను తొలగించాలని సీఎం ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారు ఆస్పత్రికి వస్తే డబ్బుకోసం వేచి చూడాల్సిన అవసరం లేదనే రీతిలో తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచే కొంత మొత్తాన్ని దీనికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి విధివిధానాలు ఖరారు చేయాలని, త్వరలోనే ఓ కార్యక్రమాన్ని ప్రకటించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.

### అంగన్‌వాడీ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం

నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్వర్యంలో అంగన్‌వాడీ వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. పిల్లలు, గర్భిణీలకు సరైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో 53శాతం మహిళలకు రక్తహీనత ఉంది. దానిని తగ్గించేందుకు సరైన పౌష్టికాహారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. గతంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆహారం బిల్లులు కూడా పెండింగ్ పెట్టి వెళ్లిపోయారు. వీటన్నిటిని సరిదిద్దుకుంటూ రాష్ట్రాన్ని మహిళా పక్షపాతిగా సీఎం జగన్ పాలిస్తున్నారు. మద్యం ధరలు పెంచి మద్యాన్ని పేదలకు దూరం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. సీఎం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మహిళలంతా స్వాగతిస్తున్నారు. కానీ ప్రతిపక్షనేత చంద్రబాబు మాత్రం జీర్ణించుకోలేకపోతున్నా'రని విమర్శించారు.

### 20న ఏపీ సెట్..

మంది అభ్యర్థులు హాజరవుతున్నారని వెల్లడించారు. విశాఖ రీజియన్‌లో అత్యధికంగా 7805 మంది హాజరవుతున్నారన్నారు. పరీక్ష హాలులోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదని.. తీసుకొస్తే కేసులు నమోదు చేస్తామని వీసీ స్పష్టం చేశారు.

### సచివాలయాలకు మౌలిక వసతులు కల్పించాలి

వి.వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగ నియామకాలు జరుపామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పక్కా భవనాలు లభించడం లేదని, కొత్త పంచాయతీ భవనాలు నిర్మించాలని చెప్పారు. ముఖ్యంగా 60 పంచాయతీలలో ఈ సమస్య ఉందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్య కార్యదర్శి కొత్త భవనాలను నిర్మించేందుకు నిధులు సమకూరుస్తామన్నారు. ఆన్ లైన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో నెట్వర్క్, తెలుగు ఫాంట్ రకాలలో తేడాలు ఇబ్బందికరంగా ఉంటున్నాయని తెలియజేశారు. సచివాలయాలకు ఫర్నిచర్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అమరావతి నుండి పంచాయతీరాజ్ కమిషనర్ గిరిజా శంకర్ పాల్గొనగా, విశాఖపట్నం నుండి జాయింట్ కలెక్టర్ ఎల్ శివశంకర్ జెడ్.పి. సీఈవో రమణ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం ముసుగులో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు
## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రామచంద్రయ్య

హైదరాబాద్ : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అనుచరులు జర్నలిజం ముసుగు వేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సీ రామచంద్రయ్య విరుచుకుపడ్డారు. ప్రభుత్వం చేసే ప్రతి పనిపైనా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. నాలుగు నెలల ప్రభుత్వంపై ఎల్లో మీడియా విషం కక్కుతోందని సీ రామచంద్రయ్య నిప్పులు చెరిగారు.

రామచంద్రయ్య శుక్రవారమిక్కడ మీడియా మాట్లాడుతూ... జర్నలిజం ముసుగు వేసుకుని ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం 18మంది ఎర్ర చందనం కూలీలను చంపేస్తే ఆ సెక్షన్ మీడియా మాట్లాడిందా?.

గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి అంతమంది చనిపోతే దానికి కారణం చంద్రబాబు అని ఆ మీడియాకు కనపడలేదా?. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వార్తలు రాశారా?. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు తప్పు ఎత్తి చూపారా?. రాష్ట్రం అప్పుల్లో ఉంటే చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో ప్రయివేట్ విమానాల్లో తిరుగుతూ కోట్లు ఖర్చు పెట్టారు. కాల్ మనీ కేసుల్లో ప్రాణాలు పోతుంటే ఎల్లో మీడియా స్పందించిందా?. రాజధాని భూముల కొనుగోలులో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగింది అప్పు డు ఆ మీడియా రాసిందా?. వారు కోరుకునే వ్యక్తి సీఎం అవడం కోసం ఎల్లో మీడియా జర్నలిజం హక్కులు మరిచిపోయింది. చంద్రబాబు రాజ్యం కోసం ఎల్లో మీడియా కృషి చేసింది.

ఒక పత్రికాధిపతి వల్లే తెలుగుదేశం పార్టీ నాశనం అయింది. ఆ మాట టీడీపీ వాళ్లే అంటున్నారు. చంద్రబాబు ఓ మాఫియాను సృష్టించుకున్నారు. ఆ మాఫియా క్రియేషన్ కోసం ఎల్లో మీడియా ఉపయోగపడింది. హుజూర్ నగర్‌లో తెలంగాణ సీఎం కేసీఆర్ సభ రద్దు మీద చండాలమైన వార్తలు ఎల్లో మీడియా రాసింది. చివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కుటుంబ విలువలు తెలియదంటూ నీచంగా రాశారు. పేపరు ఉందికదా అని ఇష్టమొచ్చిన రాతలు రాస్తారు. చంద్రబాబు కోసం, చంద్రబాబు యొక్క, చంద్రబాబు కొరకు ఆ మీడియా ఉంది అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఛార్జిషీటు నమోదుతో కేసు మరింత జఠిలం
## పీకల్లోతు కష్టాల్లో చిదంబరం

న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా మనీ ల్యాండరింగ్ కేసులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం పీకల్లోతు కష్టాల్లో చిక్కుకుపోయారు. ఈ కేసులో తాజాగా చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరం, పీటర్ ముఖర్జీ, ఇంద్రాణీ ముఖర్జీతో కలిపి మొత్తం 13మంది పేర్లను సీబీఐ చార్జీషీటులో చేర్చింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో రూ. 310కోట్లు అక్రమంగా నిధులను మళ్లించడంపై ఆయనపై సీబీఐ అధికారులు చార్జిషీటు నమోదు చేశారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో ఆగస్టు 21న చిదంబరంను అరెస్ట్ చేసి తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అప్పటి నుంచి సీబీఐ, ఈడీ అధికారుల సమక్షంలో కస్టడీలో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది కపిల్‌సిబాల్ బెయిల్ తీసుకురావడానికి విశ్వప్రయత్నాలు చేసిన ఫలించలేదు. కాగా ఐఎన్ఎక్స్ మీడియా కేసులో కార్తీ చిదంబరంపై చార్జీషీటు నమోదు కావడం ఇదే మొదటిసారి. కార్తీ చిదంబరం సన్నిహితుడు భాస్కర్, కేంద్ర మాజీ కార్యదర్శి ఆర్ ప్రసాద్, విదేశీ వ్యవహారాల మాజీ డైరెక్టర్ ప్రబోద్ సక్సేనా, ఆర్థిక వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి అనూప్ పూజారి, అదనపు కార్యదర్శి సిద్ధుశ్రీ కుల్వార్, చెస్ నిర్వహణ యాజమాన్యం పేర్లను కూడా సీబీఐ అధికారులు చార్జీషీటులో నమోదు చేశారు. చార్జీషీటు నమోదు కావడంతో కేసు మరింత జఠిలమైనట్లు తెలుస్తోంది. కాగా ఈ కేసు సోమవారం విచారణకు రానుంది.

## గ్రామ సచివాలయాలకు సైబర్ కళ



అమరావతి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదాల్చిన గ్రామ సచివాలయాలు అత్యాధునిక రూపు సంతరించుకోనున్నాయి. ప్రజల చెంతకు పాలనే లక్ష్యంగా అంకురించిన కలలను కార్యాచరణకు తీసుకువచ్చిన క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాలకు ఇంటర్‌నెట్ సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ దిశగా అన్ని జిల్లాల్లోని గ్రామ, వార్డు సచివాలయాలకు ఇంటర్‌నెట్ కల్పించేందుకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ టెండర్ నోటీసును జారీ చేశారు.

నోటిఫికేషన్ ప్రకారం నేటి నుంచి టెండర్ దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకూ టెండర్లను స్వీకరిస్తారని నోటీసులో పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెక్నికల్ బిడ్‌లను తెరుస్తారు. ఈనెల 28న ఉదయం 11 గంటలకు ఆర్థిక బిడ్‌లను ఓపెన్ చేస్తారు. టెండర్ డాక్యుమెంట్‌ను cpr.ap.gov.inలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా హనుమాన్ దీక్ష ప్రారంభం



చోడవరం: మండలంలోని గజపతినగరం జంక్షన్‌లో గల అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష మాలధారణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమయింది. ఆలయ కమిటీ మరియు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కె.కోటపాడు మండలం, పొడుగుపాలెం, రామానంద గురుపీఠం గురుస్వామి, హనుమత్ ఉపాసకులు లెక్కల కుమార్ స్వామి, జి.జగన్నాధపురం గురుస్వామి, హనుమత్ ఉపాసకులు రొంగలి పరశురామ్ పాల్గొని హనుమాన్ దీక్షదారులకు మాలధారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం హనుమాన్ దీక్ష దారులతో పాటు నర్సాపురం, దుడ్డుపాలెం తదతర గ్రామాలకు చెందిన హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## గీతం న్యాయకళాశాలలో సీనియర్ అడ్వకేట్ ప్రసంగం



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ న్యాయవాది జాఆరా శుక్రవారం ప్రసంగించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్ (సిపిసి) తో పాటు లా ఆఫ్ లిమిటిషన్ పై న్యాయస్థానాలు వెలువరించిన కేసులు ఉదహరిస్తూ అమె చేసిన ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని వివిధ అంశాలను మరియు సివిల్ వాజ్యం యొక్క స్టేటివ్ కేసులను గురించి వివరించారు. సబ్‌స్టాంటివ్ లాస్ మరియు ప్రొసీడ్యూరల్ లా, సివిల్ కోర్టు జురిస్టిక్షన్, సబ్ జుడిస్ యొక్క ముఖ్యమైనవి కొన్నింటిని గురించి అమె వివరించారు. మరో రెండు రోజుల పాటు ఈ ప్రసంగాలు కొనసాగుతోయని గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు.

## 16వ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



మధురవాడ: మహావిశాఖ నాలుగో వార్డ్ పరిధి బక్కన్నపాలెం 16వ బెటాలియన్ ఎ. పి. యస్. పి. బక్కన్నపాలెం అడిషనల్ సిఎంటి పి. శామ్యూల్ జాన్ ఆధ్వర్యంలో కమ్మేమోరేషన్ డే సందర్భంగా స్వచ్ఛ్ భారత్ మరియు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పలు పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పి. శామ్యూల్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం విద్యార్థి స్థాయి నుంచే నేర్చుకోవాలని మన ఆరోగ్యం మరియు భవిష్యత్తు బంగారు బాట వేసినట్టే నని ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు కె. తులసి రావు, కె. తులసి దాస్, మరియు ఆర్ ఎస్ఐ లు, ఏ ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది, స్వచ్ఛభారత్‌లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు .

## ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహణకు ఏర్పాట్ల పరిశీలన



శ్రీకాకుళం: నవంబరు 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు శ్రీకాకుళంలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ ఏర్పాట్లను ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి కర్నల్ భూపేందర్ సింగ్ పరిశీలించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, క ృష్ణ జిల్లాలతో పాటు పుదుచ్చేరి రాష్ట్రంలోని యానాం జిల్లాతో సహా మొత్తం 7 జిల్లాలకు చెందిన యువతను సైన్యంలో చేర్చుకొనుటకు గాను ఎంపిక చేయనున్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రిక్రూట్ మెంటు సజావుగా నిర్వహించేందుకుగాను అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన జిల్లా అధికారులను కోరారు. రిక్రూట్ మెటు పర్యవేక్షణకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ఆర్మీ అధికారులకు వసతి ఏర్పాటు కొరకు కళాశాల హాస్టలు ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ హాజరయ్యే అభ్యర్థులకు మరుగుదొడ్లు, బోజన వసతి, కరెంటు తదితర ఏర్పాట్ల గురించి అదికారులతో కలిసి పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, బ్యారికేడింగ్,విద్యుత్ దీపాలు,వైద్య శిబిరాలు ఏర్పాటు,రవాణా తదితర ఏర్పాట్ల కొరకు అధికారులతో చర్చించారు.

భూపేందర్ సింగ్ మాట్లాడుతూ అభ్యర్థులు ఆన్ లైన్ లోనే దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని కలిగించడం జరిగిందని తెలిపారు. అక్టోబరు 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం వుందని, అక్టోబరు 23 నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు. రాత పరీక్ష, శారీరక పరీక్షలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థుల వయస్సు జనవరి 1 వతేదీ 2019 నాటికి 17½ సం.లు పూర్తవ్వాలని, 23 సం.లు లోపువుండాలని తెలిపారు. ఈ రిక్రూట్ మెంట్, అవివహిత పురుష అభ్యర్థులకు మాత్రమే నని తెలిపారు.

(1) సోల్డరు-జి.డి పోస్టునకు 17 ½ నుండి 21 సం.లు వుండాలని, 10వ తరగతి 45 శాతం మార్కులతో పాస్ కావలసి వుంటుందన్నారు

. (2) సోల్జర్ టెక్నికల్ పోస్టునకు 17 ½ నుండి 23 సం.లు వుండాలని, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, ఇంగ్లీషు సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ 50 శాతం మార్కులతో పాస్ కావాలని, తెలిపారు.

(3) సోల్జర్ టెక్నికల్ నర్సింగ్ అసిస్టెంట్ (ఎ.ఎం.సి.)/నర్సింగ్, అసిస్టెంట్ వెటర్నరీ (ఆర్.వి.సి) 50 శాతం మార్కులతో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, ఇంగ్లీషు సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ పాస్ అయి వుండాలన్నారు.

(4) సోల్జర్ క్లర్క్/సోల్జర్ స్టోర్ కీపర్ టెక్నికల్ (అల్ ఆర్మ్స్) పోస్టునకు : ఆర్ట్స్, సైన్స్, కామర్స్, ఇంగ్లీషు సబ్జెక్టులను 60 శాతం మార్కులతో 10వ తరగతి/ ఇంగ్లీషు, మేథ్స్, అక్కౌంట్స్, బుక్ కీపింగ్, సబ్జెక్టులతో 12 వ తరగతి పాస్ కావలి వుంటుందన్నారు. వీరు 17 ½ నుండి 23 సం.ల వయోపరిమితి కలిగివుండాలన్నారు.

(5) సోల్జర్ ట్రేడ్స్ మెన్ (అల్ ఆర్మ్స్) : 10 వతరగతి ఉత్తీర్ణత పొంది వుండాలని, 17 ½ నుండి 23 సం.లు వయస్సు కలిగి వుండాలని తెలిపారు.

(6) సోల్జర్ ట్రేడ్స్ మెన్ (అల్ ఆర్మస్) : 8వ తరగతి పాసై వుండాలన్నారు. 33 శాతం మార్కులు సాధించాలన్నారు.

అభ్యర్థులు ఎంపిక నిమిత్తం అడ్మిట్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ కార్డులను, 20 పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలను, విద్యార్హత ధ ృవీకరణ పత్రాలను, ఈ సేవ ద్వారా పొందిన లేటెస్ట్ కమ్యూనిటీ, నేటివిటీ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేటులను ( తహశీల్దార్ సంతకం చేసి ఇచ్చిన ఎన్.ఎస్.ఐ.డి నెంబరు బార్ కోడ్ గల ధృవపత్రం, మున్సిపల్ కార్పొరేషన్/గ్రామ సర్పంచ్ ధ ృవీకరించిన ఫోటోతో కూడిన కేరెక్టర్ సర్టిఫికేట్, అవివాహిత ధ ృవపత్రాలు, ఎన్.సి.సి,స్పోర్ట్స్ మెన్ సర్టిఫికేటు, మాజీ సైనికోద్యోగుల పిల్లలైన సందర్భంలో రికార్డ్స్ అధికారి ఇచ్చిన డిసెండెంట్ సర్టిఫికేటు లను తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నామని, మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని, వారి మాటలునమ్మిమోసపోవద్దనిచెప్పారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ లాల్ సింగు, విద్యుత్ శాఖ ఎస్.ఇ. ఎన్.రమేష్, ఎ.ఇ. సురేష్ కుమార్, గవర్నమెంటు డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డా. జి.లచ్చన్న,రోడ్లు,భవనాలశాఖ ఎఇఇ గోపాలరావు, మునిసిపల్ కార్పొరేషను ఇంజనీరు దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకార కుటుంబాలకు పరామర్శ



ఫిషింగ్‌యార్డ్: 17 వార్డు పరిధిలో గల పెద జాలరిపేటలో ఇటీవల సముద్రంలోకి వేటకు వెళ్లిన సమయంలో పిడుగు పాటుకు గురై గల్లంతైన అరిసిల్లి పోతురాజు కుటుంబాన్ని అదే ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన సతీష్ కుటుంబాన్ని శుక్రవారం లోకసభ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, వైసీపీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఉదయం పరామర్శించారు.

ముందుగా పోతురాజు కుటుంబానికి చెందిన వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం తరపున తక్షణమే సహాయం అందేవిధంగా ప్రభుత్వ అధికారులుకు ఆదేశించారు.

తమవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో జాలరిపేట పెద్దలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ నిల్వలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

- సర్కారీ మద్యం షాపులకు తూట్లు
- అనధికార నిల్వ మద్యం విలువ సుమారు రెండు లక్షలు
- దాడుల్లో పాల్గొన్న విశాఖ టాస్క్ ఫోర్స్ సిబ్బంది
- గాజువాక ఎక్సైజ్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ



మధురవాడ, మహా విశాఖ నాలుగో వార్డు పరిధి పోతినమల్లయ్య పాలెం లో మద్యం అక్రమ నిల్వలపై శుక్రవారం గాజువాక ఎక్సైజ్ సూపరిండెంట్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు, ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం..

సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే వివిధ బ్రాండ్ల గల మద్యం నిల్వలను గుర్తించామని, గతంలో నిర్వహించిన మద్యం దుకాణాల్లో మిగిలిన సరుకుని అనధికారికంగా దాచి ఉంచిన భవనంపై దాడి చేశామని బంక నరసింగరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సర్కారీ మద్యం షాపులకు తూట్లు పొడుస్తూ అక్రమ నిల్వలు చేసుకుని విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం అందడడంతో విశాఖ టాస్క్ ఫోర్స్ సిఐ ఏ.ఎస్.దొర, ఎస్ ఐ బాబు రావు నిఘా పెట్టి పట్టుకున్నామని తెలిపారు, ఈ సందర్భంగా ఎస్ ఐ బాబురావును ఎక్సైజ్ సూపరిండెంట్ అన్నపూర్ణ అభినందించారు, ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్. ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల కోలాహలం మధ్య మాజీ ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు



చోడవరం: పట్టణంలోని టీడీపి కార్యాలయంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కోలాహలం మధ్య మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నియోజకవర్గంలోని చోడవరం, బుచ్చియ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలల నుంచి అభిమానులు భారీగా తరలివచ్చి పూలమాలలు, గజమాలలతో సత్కరించి, కేక్ కటింగ్ చేయించి మాజీ ఎమ్మెల్యే రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్‌పీటీసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీలు గూనూరు కొండతల్లి, పెదబాబు, కోటవీధి, యడ్లవీధి టీడీపి సీనియర్ నాయకులు ముడుసు గోవింద, మాదిరెడ్డి జోగినాయుడు, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ వైస్ ఎం.పీపీ భూతనాథ నానికుమార్, మాజీ సర్పంచ్‌లు ఏడువాక లక్ష్మణకుమార్, వేగి శ్రీనివాసరావు,దొడ్డి కిశోర్, శరగడం శ్రీనివాసరావు, జెట్టి మాణిక్యం, కేదారిశెట్టి గుప్తా, ఆడారి వెంకట అప్పారావు, టీడీపి నాయకులు బత్తుల తాతయ్యబాబు, మాజీ వార్డు మెంబర్ టి.శ్రీను, వేగి ముత్యాలనాయుడు,నాగులాపల్లి సూర్యనారాయణ, నారాయణరావు, ఒబలరెడ్డి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమయిన నియోజకవర్గ స్థాయి క్రీడలు



చోడవరం: పట్టణంలోని ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో సి.ఎం, కప్ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఉషోదయ విద్యా సంస్థల ఛైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, ఇన్ చార్జి ఎం.ఈవో జి.జె.సుందర్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అండర్-14, అండర్-17, బాలబాలికల విభాగంలో మొదటి రోజున కబడ్డీ, వాలీపోటీలు నిర్వహించి, జిల్లా జట్లను ఎంపిక చేశారు. నియోజకవర్గంలోని చోడవరం, రావికమతం, బుచ్చియ్యపేట, రోలుగుంట మండలాలలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 720 మంది క్రీడా కారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. కాగా నేడు(శనివారం)శ్రీ విజ్ఞాన్ పాఠశాల ఆవరణలో నియోజకవర్గస్థాయి ఖో-ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త లెక్కల రమేష్, పి.ఈ.టి అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.అప్పలనాయుడు తెలిపారు.

## సత్యసాయి సేవలు ఆదర్శనీయం

- విద్యతోనే అపారమైన ఉపాధి అవకాశాలు
- 382 మంది కస్తూరిబా, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, శానిటరీ రుమాళ్లు పంపిణీ



విశాఖపట్నం : ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి సంస్థలు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని సబ్బవరం మండల తహశీల్దార్ బి. రమాదేవి, ఎం.పి.డి.ఓ. కె. రమేష్‌నాయుడులు కొనియాడారు. శుక్రవారం సబ్బవరం కస్తూరిబా గాంధీ పాఠశాలలో 382 మంది విద్యార్థినిలకు సుజాతనగర్ సత్యసాయిబాబా భజనమండలి బృందం దుప్పట్లు, శానిటరీ రుమాన్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎం.పి.డి.ఓ.లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సత్యసాయి సంస్థలు చేస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులకు విద్యతోనే అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతిఒక్కరూ ఉన్నతస్థాయి విద్యాభ్యాసం సాగించి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు. మండల పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు.

సత్యసాయి భజన మండలి గౌరవాధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు అద్భుతమైన ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారన్నారు. మంచి విద్యాభ్యాసం చేపట్టినవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. సుజాతనగర్ భజనమండలి నిరంతరం అధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత కొన్నేళ్లుగా ఈ సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సుజాతనగర్‌లో భజనమండలి బృందం నిర్మించిన ఆనందనిలయం ఆలయం పెందుర్తి ప్రాంత ప్రజలకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు బుజ్జిబాబు, గోపి, కృష్ణ, స్థానిక వైసీపీ నాయకులు కర్రి బాబు, రమణ మాస్టారు, వివేకానంద స్ఫూర్తి స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు కె. శ్రీనివాసవర్మ, కస్తూరిబా ఎస్సీ, ఎస్టీ పాఠశాల ప్రిన్సిపాల్స్, వార్డన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## జీతాలివ్వకపోవడం దారుణం

ప్రపంచ శాంతి పరిరక్షణకు, దేశాల మధ్య సౌహార్ద్ర సంబంధాలకు, సామాజిక పురోగతికి, సాంస్కృతిక వికాసానికి వేదికగా భాసిల్లుతున్న ఐక్యరాజ్యసమితికి సిబ్బంది జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించడం ఆందోళనకరం. సభ్యదేశాలు తమ వాటా మొత్తం చెల్లించకపోవడం, ఆలస్యంగా ఇవ్వడం వంటి కారణాల వల్ల ఐక్యరాజ్యసమితి తన కార్యకలాపాలను నిర్వహించుకోలేకపోతున్నది. ఇప్పటికే ఏసీలు, హీటర్ల వాడకంపై పరిమితులు విధించడం, ఎస్కలేటర్లు నిలిపి వేయడం, డాక్యుమెంట్లు ముద్రించకపోవడం వంటి అనేక పొదుపు చర్యలు తీసుకున్నారు. ప్రయాణాలు, సమావేశాలు కూడా రద్దుచేసుకోవడం వల్ల సమితి సమర్థత దెబ్బతింటున్నది. ఆర్థికంగా ఇదే పరిస్థితి కొనసాగితే డిసెంబర్ నుంచి సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడా సొమ్ము ఉండదు. గతేడాది నుంచి మిగులు నిధులన్నీ ఖర్చయిపోతున్నాయి. సమితి గతేడాది 488 మిలియన్ డాలర్ల లోటును ఎదుర్కొన్నది. ఈ ఏడాది లోటు ఇంకా ఎక్కువే ఉంటుందని అంచనా. శాంతి పరిరక్షణ కార్యకలాపాలు కొన్ని విరమించుకోవడం వల్ల వచ్చిన మిగులుతో నెట్టుకువస్తున్నారు. సమితిలో మొత్తం 193 దేశాలకు సభ్యత్వం ఉన్నది. వీటిలో భారత్‌తోపాటు కొన్ని దేశాలు క్రమబద్ధంగా తమ వాటాను చెల్లిస్తున్నాయి. దాదాపు మూడింట రెండు వంతుల దేశాలు పూర్తిగా చెల్లించకపోవడం లేదా జాప్యం చేయడం వల్ల ఈ సంక్షోభం తలెత్తుతున్నది. స్థూల జాతీయాదా యం, చెల్లింపు స్థోమత, రుణాలు మొదలైన అంశాల ప్రాతిపదికగా ఒక్కో దేశం వాటాను నిర్ణయిస్తారు. పేద దేశాల వాటా చాలా తక్కువ గా ఉంటుంది. కానీ అత్యంత పెద్ద ఆర్థికవ్యవస్థ అయిన అమెరికా తన వాటా ఇవ్వకుండా సతాయించడం ఐక్యరాజ్యసమితి సంక్షోభానికి ప్రధా న కారణం. దేశాల మధ్య వివాదాలను పరిష్కరించే అంతర్జాతీయ వేదిక లేకపోవడం వల్లనే అనేక యుద్ధా లు తలెత్తాయి. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత నానాజాతి సమితి ఏర్పాటు జరిగింది. ఈ వేదికను సద్వినియోగం చేసుకోలేకపోవడం వల్లనే రెండవ ప్రపంచయుద్ధం వచ్చింది. ఈ మారణహోమాలు మళ్లా జరుగకూడదనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్యసమితి ఏర్పాటైంది. అమెరికా, బ్రిటన్ తదితర ఐదు దేశాలకు వీటో అధికారం ఇవ్వడం ద్వారా వాటి బాధ్యత పెరిగింది. ఎక్కువ నిధులు చెల్లించడంతో పాటు ఈ సమితి ద్వారా ఐదు పెద్ద దేశాలు లబ్ధి పొందాయి కూడా. అనేక సందర్భాల్లో ఐక్యరాజ్యసమితి విఫలమైన మాట నిజం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోని ఐదు వీటో అధికారం కలిగి ఉన్న దేశాలు మిగ తా దేశాల కన్నా ఎక్కువ నిధులు ఇవ్వవలసి ఉంటుంది. ఐక్యరాజ్యసమితికి వచ్చే ఆదాయం లో ఇరువై రెండు శాతం అమెరికా చెల్లించాలె. కానీ అంతర్జాతీయ రాజకీయాల్లో ఒంటెద్దు పోక డ పోతున్న అమెరికాకు ఐక్యరాజ్యసమితి నిర్ణయాలు నచ్చడం లేదు. తమ సొమ్ము తింటున్న ఐక్యరాజ్యసమితి తమకు వ్యతిరేకంగా తీర్మానా లు చేస్తున్నదనేది అమెరికా ఆగ్రహం. 1994లో అమెరికా దిగువసభ శాంతి పరిరక్షణ కార్యకలాపాల చెల్లింపుపై పరిమితి విధించింది. దీంతో అమెరికా ఈ అవసరాలకు దాదాపు రెండు వం దల నలభై కోట్ల డాలర్ల మేర చెల్లించవలసి ఉన్న ది. సాధారణ బడ్జెట్‌కు బకాయిలు వంద కోట్ల డాలర్ల మేర ఉన్నాయి. సమితి బడ్జెట్‌లో చైనా వాటా పన్నెండు శాతంగా ఉన్నది. చైనా ఆర్థిక శక్తి గా వేగంగా ఎదుగుతున్నందువల్ల వచ్చే పదేండ్లలో అమెరికా వాటాతో సమానంగా చెల్లించవలసి ఉంటుందనే ఆశాభావం వ్యక్తమవుతున్నది. కానీ తక్షణ సమస్య తీరవలసి ఉన్నది. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి వెంటనే తమ వాటాలు చెల్లించాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సభ్య దేశాలకు లేఖలు రాస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చిన తర్వాత ఐక్యరాజ్యసమితి పట్ల మరింత వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. సమితి నిధులను దుబారా చేస్తున్నదని ట్రంప్ విమర్శిస్తున్నారు. కానీ సమితిని బలహీనపరుచడం ట్రంప్ విధానమనే అభిప్రాయం కలుగుతున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థను కూడా పనిచేయకుండా నిర్వీర్యం చేయడానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

# సచివాలయాలను త్వరితగతిన నిర్మించాలి

## పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది




శ్రీకాకుళం: సచివాలయాల భవనాలను త్వరితగతిన నిర్మించాలని పంచాయితీరాజ్ ముఖ్యకార్యదర్శి గోపాలక ృష్ణ ద్వివేది తెలిపారు. శుక్రవారం పంచాయితీరాజ్ కమీషనరు గిరిజాశంకర్ తో కలసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సచివాలయాల భవనాల నిర్మాణం, ఉద్యోగుల నియామకానికి రెండవ విడత భర్తీ ప్రక్రియ, 2వ విడత కౌన్సిలింగ్ ప్రక్రియ, సచివాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం, ఫర్నిచర్, స్టేషనరీ సామగ్రి సమకూర్చడం, టెండర్ల ప్రక్రియ తదితర అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు.. గ్రామ సచివాలయాల నూతన భవన నిర్మాణానికి రూ.35 లక్షలు, వున్న భవనాలకు విస్త ృతపరచడానికి లేదా అదనపు గదుల నిర్మాణానికి రూ.12 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖాళీగా వున్న సచివాలయ ఉద్యోగుల పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత పోస్టులను స్థానిక గిరిజనులతో భర్తీ చేయాలన్నారు. సచివాలయాలకు ఇంటర్నెట్ సమకూర్చాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ, ఫర్నిచర్ కోసం టెండర్లను పిలవడం జరిగిందన్నారు. 2వ విడత కౌన్సిలింగ్, భర్తీ ప్రక్రియలను సజావుగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయితీరాజ్ ముఖ్యకార్యదర్శికి వివరించారు. ఈ సమావేశానికి పంచాయితీరాజ్ పర్యవేక్షక ఇంజనీరు ఎస్.రామమోహన్, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి.చక్రధరరావు, జిల్లా పంచాయితీ అధికారి రవికుమార్, నగరపాలక సంసధ కమీషనరు ఎం..గీతాదేవి, సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు కె.వి.ఆదిత్య లక్ష్మి, సెట్ శ్రీ సి.ఇ.ఓ.జి.శ్రీనివాసరావు, తదితరులు హాజరైనారు.

# వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు




సీతమ్మ ధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 14 వార్డుకు చెందిన బి.జె.పి రాష్ట్ర మైనారిటీ విభాగం ఎగ్జుకుటివ్ మెంబర్ మహ్మద్ ఆశా మరియు 20 మంది కార్యకర్తలు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గుడ్ల భాస్కర్ రెడ్డి,సాడి పద్మా రెడ్డి,గుడ్ల అశోక్ రెడ్డి,రామిరెడ్డి,బానాల శ్రీను,పోతు సత్యనారాయణ,విశ్వనాదరాజు,షేఖ్ బాబ్జి, హరిపట్నాయక్,తదితరులు పాల్గొన్నారు



ఇందిరా మార్కెట్ ను బాగుపలచాలంటూ జనసేన నాయకులు రాజాన సూర్యచంద్ర ఆధ్వర్యంలో ధర్నా చేసామని విజయభాను ప్రతినిధి కి తెలిపారు.



దొండపర్తి వద్ద గల శ్రీ ఏరుకుమాంబ అమ్మవారి 16వ వార్షికోత్సవ సందర్భంగా వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . వైఎస్సార్ సీపీ 15వ వార్డు సర్వసిద్ధి సర్వేశ్వరరావు, ఇతర వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కవి సమయం

### మనిషి ప్రవర్తన

మంచి మనస్సు ఆలోచనా ధోరణి
సమాజ శ్రేయస్సు, పరుల హితం
పరోపకారం, క్షమాగుణం
సహనం, సర్వజీవ సమానత్వం
సాత్విక ప్రవర్తన, మితభాషణం
సజ్జన సాంగత్యం, ప్రేమతత్వం
సత్పురుషుల ఆలోచనా తత్వం
మనందరికీ స్ఫూర్తిదాయకం
కోరికలను నియంత్రించుకోవడం
అరిషడ్వర్గాలను లోబరుచుకోవడం
మానవసేవే ప్రధాన కర్తవ్యంగా
ముందుకు సాగడం అవశ్యం

...కవితా రచన
సి.ప్రతాప్

# డిఎస్పీగా ఎంపికైన ఎర్రగడ్డ శృతి

**- అభినందనలను తెలిపిన గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి**



గాజువాక: గాజువాక ప్రాంతానికి చెందిన ఎర్రగడ్డ శృతి సివిల్ పోలీస్ డిఎస్పీగా ఎంపికైయ్యారు. ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1పరీక్షలలో మొదటి ప్రయత్నంలోనే ఎర్రగడ్డ శృతి సివిల్ పోలీస్ డిఎస్పీగా ఎంపికైయ్యారు. ఆమె అనంతపురంలో శిక్షణ పూర్తి చేసుకొని విధులలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈనేపద్యంలో గాజువాక నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యను తమ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఆమెను చింతలపూడి పుష్పగుఛ్చాన్నిచ్చి, శాలువా కప్పి, ఘనంగా సత్కరించి ఆమెకు ఆశీర్వాదం తెలిపారు. ఈ సంధర్భంగా చింతలపూడి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే సాదించలేనిదేమి లేదని అందుకు శృతి ఒక ఉదాహరణ అని అన్నారు. శృతి తల్లిదండ్రులిద్దరు విద్యావంతులు,స్కూల్ నిర్వాహకులు కావడంతో శృతి ఉన్నత శిఖరాలకు చేరేందుకు దోహదపడిందన్నారు. ఆమెకు మొదటి నుంచి చదువుపట్ల శ్రద్ధ, కృషి, పట్టుదల మెండుగా ఉండడంతో సులువుగా ఆమె లక్ష్యాన్నిసాధించిందని అన్నారు. సివిల్స్ లో కూడా ప్రతిభ చాటాలని కోరారు. శృతి గాజువాక ప్రాంతానికి చెందినది కావడం సంతోషంగా ఉందని, హర్షం వ్యక్తం చేసారు. సన్మాన గ్రహీత శృతి మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సహాంతో తను ఎమ్ ఫార్మసీ పూర్తి చేసిన వెంటనే సివిల్ సర్వీస్‌కు న్యూఢిల్లీలో శిక్షణ పొందానని, యుపిఎస్‌సి రక్షణ మంత్రిత్వశాఖ ఉద్యోగ నియామకాలలో ఎంపికై ఇమగ్రేష

న్ విభాగంలో ఇంటిలిజెన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తుండగా ఏపిపిఎస్‌సి పరీక్షలు రాసి డిఎస్పీగా ఎంపికైయ్యానని తెలిపారు. సివిల్స్‌లో టాపర్‌గా నిలవాలనేదే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శృతి తల్లిదండ్రులు సుధీర్, సత్యవతి, డిపిఆర్ చందు, త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని యూనియన్ల సమస్యలను సానుకూలముగా పరిష్కరిస్తా

**- కమిషనర్ డా॥ జి. సృజన**

విశాఖపట్నం : జివిఎంసికి చెందిన అన్ని యూనియన్లు సమస్యలను సానుకూలముగా, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించనున్నట్లు కమిషనర్ డా॥ జి.సృజన పేర్కొన్నారు. జి.వి.ఎం.సి. హెచ్ఓడిలు, అన్ని యూనియన్ల ప్రతినిధులతో శుక్రవారం ఆమె కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా లేవనెత్తిన సిబ్బంది జీతాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. సోమవారం నాటికి ఆయిల్స్, సబ్బులు పారిశుధ్య కార్మికులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యూనిఫారం, స్టిచ్చింఎ ఛార్జీలను సంక్రాంతి నాటికి అందజేయనున్నట్లు వెల్లడించారు. యూనియన్ ఎన్నికలు, యూనియన్ కార్యాలయం ఖాళీ చేయాలని కోరగా సత్వరం నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా జి.వి.ఎం.సి.లోని ఒక్కో జోన్‌కు చెందిన ఒక్కో వార్డులో ఆర్.టి.జి.ఎస్. హాజరు నిర్వహించాలని కోరగా అందుకు అన్ని యూనియన్లు అంగీకారం తెలిపాయి. అందరం సమిష్టి కృషితో విధులు నిర్వర్తిస్తే జి.వి.ఎం.సి. స్వచ్ఛతకు, అభివృద్ధికి దోహదపడుతుందని అభిలషించారు.

సమావేశంలో యూనియన్ లీడర్లు వామనరావు, వెంకటరెడ్డి, సుబ్బారావు, నూకరాజు తదితరులు సమస్యలను తెలిపారు. కన్సల్టెంట్ జి.వి.వి.ఎస్. మూర్తి, ఏడిసిలు సోమన్నారాయణ, ఎ.వి.రమణి, సన్యాసిరావు, చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వరరావు, సి.ఎం.ఓ. హెచ్.డా॥ హేమంత్, డిసిఆర్ ఫణీంద్ర, సిసిపి విద్యుల్లత, ఎడిహెచ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఎన్ఎల్ విశాఖ... ఎన్ఆర్‌డిసిల మధ్య యంఓఎ




గాజువాక: ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కుకర్మాగారంకు ప్రముఖ సంస్థ ఎన్ఆర్‌డిసిల మధ్య మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ జరిగింది. ఈ మేరకు సంస్థలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విశాఖ ఉక్కు ప్రతినిధి కె.వి.విద్యాసాగర్, ఎన్ఆర్డీసి సి.యం.డి డాక్టర్ హెచ్.పురుషోత్తంలు ఒప్పందం పత్రాలపై సంతకాలను చేసారు. ఈ సంధర్భంగా ఉక్కు డైరెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన భారతదేశం, విదేశాలలో పేటెంట్లు, కాపీరైట్స్, ట్రేడ్ మార్క్‌లు, డిజైన్ అఫిలికేషన్స్ దాఖలు చేయడంలో ఆర్ ఐఎన్ఎల్‌కు కన్సల్టెన్సీ సేవలను అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఎన్ఎల్ అధికారులు, ఎన్ఆర్డీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌ను నివారించలేం.. కానీ నియంత్రించ వచ్చు

విశాఖపట్నంః నగర వ్యాప్తంగా వృద్ధి చెందుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్ మహమ్మారి గురించి నొక్కి చెబుతున్న సుప్రసిద్ధ అంకాలజిస్ట్ డాక్టర్ బెల్లాల రవిశంకర్ వైజాగ్ లో దాదాపు 80% ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు ముదిరిన తరువాత మాత్రమే గుర్తించబడుతున్నాయి వైజాగ్, అక్టోబర్ 18,2019 : అంతర్జాతీయంగా అత్యంత సహజసిద్ధంగా కనిపిస్తోన్న క్యాన్సర్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒకటి కావడమే కాదు అధికశాతం క్యాన్సర్ మరణాలకు సైతం కారణమవుతుంది. 2018వ సంవత్సరంలో, భారతదేశంలో 67,795 నూతన ఊపిరితిత్తుల క్యాన్సర్ సంబంధిత కేసులు నమోదైతే, వారిలో 40% మందికి శరీరంలోని ఇతర భాగాలైన లింప్ నోడ్స్, కాలేయం, ఎముక, మెదడు, అడ్రినల్ గ్లాండ్ మొదలైన చోట్లలో సైతం ఆ క్యాన్సర్ వ్యాప్తి చెందింది. ఊపిరితిత్తుల క్యాన్సర్ పై తాజా సమాచారాన్ని డాక్టర్ బెల్లాలా రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఓమెగా హాస్పిటల్స్ అండ్ కన్సల్టెంట్ క్లీనికల్ అంకాలజిస్ట్, విశాఖపట్నం పంచుకోవడంతో పాటుగా ప్రజలలో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత మరియు ముందుగా రోగ నిర్ధారణ చేయాల్సిన అవసరం గురించి తెలిపారు. విజయవంతమైన చికిత్సకోసం వ్యక్తి గతీకరించిన మెడిసన్ తో టార్గెటెడ్ థెరఫీకి విప్లవాత్మక చికిత్సలను అనుసరించాల్సిన ఆవశ్యకతను తెలిపారు. వైజాగ్ లో



ఊపిరితిత్తుల క్యాన్సర్ కారణాలు మరియు ఈ సంఘటనలు పెరుగుతుండటం పట్ల డాక్టర్ బెల్లాల రవిశంకర్ మాట్లాడుతూ "గత కొద్ది సంవత్సరాలుగా మేము భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతుండడాన్ని చూస్తున్నాం. గత దశాబ్దంలో వైజాగ్ లో 30% క్యాన్సర్ కేసులు పెరిగాయి. పొగతాగడం మరియు క్యాన్సర్ కారకాలైనటువంటి అజ్ బెస్టాస్, రాడాన్, గాలి కాలుష్యం, డీజిల్ ఉద్గారాలను పీల్చడం వంటివి ఊపిరితిత్తుల క్యాన్సర్లకు అతి కీలకమైన కారకాలుగా నిలుస్తున్నాయి. ఈ కారణం చేతనే, మగవారితో పోలిస్తే మహిళలలో ఈ తరహా కేసులు పెరుగుతున్నాయి. ఈ క్యాన్సర్ కారకాలకు దూరంగా ఉండటం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్లను నియంత్రించుకునేందుకు అవకాశాలున్నాయి అని అన్నారు. 2018 నాటికి క్యాన్సర్ మరణాలకు మూడవ అతిపెద్ద కారణంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ నిలుస్తుంది. దేశంలో మొత్తం మరణాలలో దాదాపు 9%కు ఇది తోడ్పాటునందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పురుషులలో అతి సహజంగా కనిపించే క్యాన్సర్లలో ఒకటిగా ఊపిరితిత్తుల క్యాన్సర్ నిలుస్తుంటే, మహిళల నడుమ ఎక్కువగా కనిపించే క్యాన్సర్‌లో మూడవదిగా నిలిచింది ఊపిరితిత్తుల క్యాన్సర్లను ముందుగా గుర్తించాల్సిన ఆవశ్యకతను గురించి డాక్టర్ బెల్లాల మాట్లాడుతూ వైజాగ్ లో 100కు 80 కేసులను క్యాన్సర్ ముదిరిన తరువాత మాత్రమే గుర్తిస్తున్నారు. ఈ సమయంలో చేసే చికిత్సలతో కేవలం రోగి జీవితకాలాన్ని కొంతకాలం పొడిగించడం సాధ్యమవుతుంది. కానీ క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు విస్తరించడం వల్ల అతనిని కాపాడటం దుర్లభమవుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్లను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోవచ్చు కానీ ఆ ప్రమాదాన్ని నియంత్రించుకోవడం మాత్రం వ్యక్తుల చేతిలోనే ఉంటుంది. ఇటీవలి కాలంలోని అత్యాధునిక క్యాన్సర్ పరిశోధనలు కారణంగా ఈ చికిత్సలో అత్యాధునిక పద్ధతులు సైతం వచ్చాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు

- దేవరాపల్లి తహశీల్దార్ రమేష్ బాబు

దేవరాపల్లి : అర్హత కలిగిన పేదలందరికీ ఇల్లు స్థలాలు మంజూరు చేయడం జరిగిందని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నచో దరఖాస్తు చేసుకోవచ్చని దేవరాపల్లి తహశీల్దార్ జె. రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని వేచలం, మామిడిపల్లి, కొత్త పెంట, చిననందిపల్లి, వాలాబు, తిమిరాం, గ్రామాలలో ఇళ్ల స్థలాలు మంజూరు కై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వాలాబు లో మాట్లాడుతూ, ఇళ్ల స్థలాలు మంజూరు నివేదికను గ్రామ సభలో చదివి వినిపించడంతో పాటు ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నచో వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అర్హత జాబితాలో ఏమైన లోటుపాట్లు ఉన్నట్లయితే ఈ గ్రామ సభలో తెలియజేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమాలను డిప్యూటీ తహశీల్దార్ కె. అరుణ్ చంద్, ఆర్ఐ లు ఎస్. అప్పలస్వామి, వై శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## వచ్చే నెల 22న ఉచిత సామూహిక వివాహాలు

విశాఖపట్నం : వన్‌టౌన్ ప్రాంతంలో గల శ్రీ వాసవీ కల్యాణ మండప సంఘం వారి ఆధ్వర్యంలో నవంబర్ 22వతేదీ నాడు ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు కల్యాణ మండప సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు విన్నకోట రామమూర్తి మరియు కందుల మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత సామూహిక వివాహాల్లో రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న వారైననూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల్లో యువతీ, యువకులకు వారి వారి కుటుంబాల్లో పెద్దల అభీష్టం మేరకు ఈ సామూహిక వివాహాలు జరుపుతామన్నారు. తమ ఆధ్వర్యంలో గల కల్యాణ మండపంలో నామమాత్ర రుసుం తీసుకుని పెళ్ళిళ్ళు మరియు ఇతర శుభకార్యములకు అద్దెకు ఇవ్వడమే కాకుండా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల్లో యువతీ యువకులకు సామూహిక వివాహాలు జరిపిస్తారు.

## అనంద వేదిక శిక్షణా తరగతులను ప్రారంభం

భీమునిపట్నం: స్థానిక మున్సిపల్ హై స్కూల్‌లో అనంద వేదిక శిక్షణా తరగతులను శుక్రవారం ఎంఇఓ కె.వి.బాలమణి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ హెచ్‌ఎం చెట్టి సింహా చలం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఉపా ద్యాయులు తమ బోధనలో నైపుణ్యాన్ని పెంపోదించుకోవచ్చని అన్నారు.ఈ శిక్షణ ఎల్ 3 ఎల్ 4 లెవెల్స్ ఉపాద్యాయులకు అనగా ఆరవ తరగతి నుండి పదవతరగతి బోదిస్తున్న ఉపాధ్యాయులు ప్రతీ పాఠశాల నుంచి ఇద్దరు ముగ్గురు హాజరు అవుతారని తెలిపారు. దీని లో రిసోర్ పర్సన్‌లుగా టిఎస్ వి ప్రసాదరావు, ఆర్.అప్పారావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఎం.ఎం. పట్నాయక్, పైడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హెూమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కొంపెల్ల.మూర్తి,కుచిబోట్ల.ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాథరావు,ఏసి రమేష్ బాబు ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేశారు.

### క్రైస్తవ మనోభావాలను క్రైస్తవ మనోభావాలను దెబ్బతీస్తూ .. చర్చిని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

కాకినాడ: 120 సంవత్సరాల చరిత్ర కలిగిన సి బి సి ఎన్ సి స్థలాలలో కొన్ని లక్షల మందికి విద్య,వైద్య, ఆధ్యాత్మికతకు నిలయమైన సిబిసిఎన్‌సి ఎంతో ఘన చరిత్రకలిగి ఉందన్నారు.అటువంటి చరిత్ర కలిగిన ప్రదేశంలో ప్రార్ధన అవసరత కొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడానికి నిర్మాణమవుతున్న 70 అడుగుల విస్తీర్ణం కలిగిన బహిరంగ వేదికను, విద్యార్థినులకు సంబందించిన12 మరుగుదొడ్లను రాత్రికి రాత్రే కూల్చేసి క్రైస్తవ మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేసారు.పవిత్ర స్థలంలో ప్రవేసించిన భూ కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేయాలని అంతర్జాతీయ సువార్తికులు, సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్‌వి మూర్తిరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ భూవా దంపై కాకినాడ పరిసర ప్రాంతంలో ఉన్న వివిధ పాస్టర్ ఫెలోషిప్స్, బిషప్‌లతో అత్యవసర సమావేశం స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు డి కన్వెన్షన్ హాల్లో జరుగుతుంది.

## వైభవంగా అరకు పార్లమెంట్ ఎంపీ గొడ్డేటి మాధవి వివాహ వేడుకలు





కొయ్యూరులో అరకు ఎంపీ మాధవి వివాహంలో ఆమెను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దాడి వీరభద్రరావు

కొయ్యూరు : అరకు పార్లమెంట్ ఎంపీ గొడ్డేటి మాధవి వివాహం తన స్వగ్రామమైన శరభన్నపాలెం గ్రామంలో జరిగింది. గొలుగొండ మండలం, కెడిపేట గ్రామానికి చెందిన శివప్రసాదును, చిన్ననాటి స్నేహితులు కావడంతో ఒకరినొకరు ఇష్టపడి, పెద్దలను మెప్పించి వివాహం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు హాజరయ్యారు. దంపతులను ఆశీర్వదించారు. దీంతోఉ గొడ్డేటి మాధవి స్వగ్రామం శరభన్నపాలెం గ్రామంలో బాజాభజంత్రీలు మధ్య వివాహం ఘనంగా జరిగింది. దీంతో శరభన్నపాలెం గ్రామంలో సందడి వాతావరణం కనిపించింది. అలాగే పాడేరు ఎమ్మెల్యే కొటిగుళ్ల భాగ్యలక్ష్మి, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్, రవిబాబుతో పాటు పలు రాజకీయ పార్టీ నేతలు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన సరుకులను పంపిణీ చేయాలి

### జీసీసీ వైస్ ఛైర్మెన్ పిఎ శోభ



జీసీసీ గొదాములను తనిఖీ చేస్తున్న జీసీసీ వైస్‌ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పీఏ శోభ

అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం కేంద్రంలో గల గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ జీసీసీ గోదాములను తనిఖీ చేసిన పి.ఏ శోభ వైస్ ఛైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్, జీసీసీలో నాణ్యత గల సరుకులను పంపిణీ చేయాలని, ఎలాంటి అక్రమాలకు పాల్పడిన, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవు అని ఆమె తెలిపారు. గోదాము లను పరిశుభ్రంగా ఉంచాలని రికార్డుల్లో ఉన్న సరు కులు, గోదాములో సరుకులు కరెక్ట్‌గా ఉండాలి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో కాశీపట్నం జిసిసి మేనేజర్ దైవప్రసాద్, సూపరింటెండెంట్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగాల్లో అద్భుత ప్రతిభ చూపిన గిరిజన సోదరులు

దేవరాపల్లి : ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు ఇటీవల జరిగిన సచివాలయం ఉద్యోగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి అందరి మన్ననలను పొందుతున్నారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న అనంతగిరి మండలానికి చెందిన జీనబాడు గ్రామానికి చెందిన రంసాల జగన్నాథం, దేవుడమ్మ, సంతానమైన రంసాల దేవుడుఅబ్బాయిదోర, చిన్న అబ్బాయి సత్యన్నారాయణ, మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని తన తండ్రికి అదే గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మెన్ కావడంతో తండ్రికి సహకరిస్తూ పెద్దబ్బాయి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ యూనివర్సిటీ వెంకట రమణ గూడెం బిఎస్‌సి హార్టికల్చర్ పూర్తి చేశాడు. ఇటీవల జరిగిన సచివాలయం ఉద్యోగాలలో హార్టికల్చర్ విభాగం నుంచి 73 మార్కులు సాధించి కాశీపట్నం పంచాయతీ సచివాలయం ఉద్యోగిగా నియమితుడయ్యాడు, అలాగే తమ్ముడు సత్యనారాయణ నూజివీడు లో త్రిబుల్ ఐటీ పూర్తిచేసి సచివాలయం ఉద్యోగంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం సంపా దించాడు. ఇలా ఆ తల్లిదండ్రులకు పుట్టిన ఇద్దరు సంతానం ఏకకాలంలో ఒకే సారి ఉద్యోగాల సాధించడం పట్ల ఆ గ్రామం, వారి కుటుంబీకులు, బంధువులు, ఆ తల్లిదండ్రుల పెంపకం సైలని అందరూ అభినందిస్తున్నారు. గిరిజన గ్రామాలకు వన్నె తెచ్చిన అన్నదమ్ములు అంటూ అందరూ ప్రశంసిస్తున్నారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరి సత్యనారాయణ హత్య అమానుషం



భీమునిపట్నం: తూర్పుగోదావరి జిల్లా తుని నియోజకవర్గం లో ఇటీవల తొండంగి మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి సత్యనారాయణ దారుణ హత్య అత్యంత అమానుష చర్య అని, దీనిని వ మా న వ తా వా ద ం ల ం ద ర ూ ఖండించాలని భీమిలి ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. గురువారం భీమిలి ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ దారుణ చర్య కి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి హత్యలు మంచిది కాదని, పత్రికా స్వేచ్ఛను హరించే ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థ కి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు.ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్తులో పత్రికా రంగం తీవ్ర ఒత్తిడికి లోనవుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించి భవిష్యత్తు తరాలకి ఒక మంచి మార్గదర్శకం కావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సత్యనారాయణ కుటుంబానికి సాను భూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్వత అధ్యక్షతన రత్నగిరిపై కార్తీకమాసములో భక్తుల రద్దీపై సమీక్ష సమావేశం

- సమావేశంలో పాల్గొన్న ఈవో వి.త్రినాధరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం కొరిన కొర్కెలు తీర్చే కొండంత దేవునిగా రత్నగిరి వాసుడుగా పూజలందుకుంటున్న తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రాబోయే కార్తీక మాసంలో రత్నగిరిపై భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని దానికి అనుగుణంగా సరైన ఏర్పాట్లు చేయాలని, దీనిపై ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఈఓ త్రినాథ్ రావు మరియు ఏసీ రమేష్ బాబు సమక్షంలో దేవస్థానం ఉన్నత అధికారులకు ట్రస్ట్ బోర్డు మీటింగ్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈఓ త్రినాథ్ రావు మాట్లాడుతూ కార్తీక మాసంలో రత్నగిరికి రాష్ట్రం నలుమూలల నుండి అధికసంఖ్యలో వస్తారు కనుక భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది అని కార్తీక మాసంలో ముఖ్యమైన రోజులు ఏకాదశిలు మరియు పౌర్ణమి నాడు రద్దీ దృష్ట్యా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, దేవస్థానంలో ఉన్నత అధికారు లకు, వైదిక సిబ్బందికి మరియు ఇంజనీరింగ్ అధి కారులకు, మరియు జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ సిబ్బంది అందరూ ఏర్పాట్ల విషయంలో జాగ్రత్త వహించాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మురళీమోహన్, పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్,ఆర్‌ఐ భాస్కర ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## భీమిలి దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్



భీమునిపట్నం: కర్నూలు జిల్లా దస్తావేజు లేఖర్లు చేస్తున్న పెన్ డౌన్ కార్యక్రమంనకు సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర దస్తావేజు లేఖర్లు సంక్షేమ సంఘం తీసుకున్న నిర్ణయం మేరకు శుక్రవారం స్థానిక దస్తావేజు లేఖర్లు పెండౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆడిదం శేషగిరిరావు, డి.సత్యనారాయణ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దస్తావేజు లేఖర్ల ఆవశ్యకతను తెలియజేయడానికి ఈ పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు బి.లక్ష్మి, వేణు,భాను, సాయి శ్రీను, జి.కామేశ్వర రావు, వి.సుబ్రమణ్యం, డి.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## థామస్ అల్వా ఎడిసన్ వర్ధంతి

భీమునిపట్నం : జీవిఎంసి పరిధి రాయిప్పాలెం ప్రాదమిక పాఠశాల హెచ్.ఎం. రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం థామస్ అల్వా ఎడిసన్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవజాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బ్, ఫోనో గ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప శాస్త్ర వేత్త మరియు విజ్ఞాన్ వేత్త అని విద్యార్ధులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో చాత్రో ఉపాధ్యాయులు వివేక్, సౌమ్య, జీనత్ నూరి, విమల విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల స్పందనకు 17 వినతులు

-ఎస్.డి.సి. కె. పద్మలత



విశాఖపట్నం : ఉద్యోగుల స్పందనకు వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పందన పర్యవేక్షకులు నాగరాజుకు స్టీల్ ప్లాంట్ భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. పద్మలత పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగుల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఉద్యోగుల అర్జీలలో బదిలీలు, పదవీ విరమణ చేసినా ఇంత వరకు పెన్షన్ అందలేదని అర్జీలను స్వీకరించారు. అలాగే కంటింజెంట్ ఉద్యోగులు రెగ్యులర్ చేయమని, ఉద్యోగుల ఇంక్రిమెంట్లు, తదితర సమస్యల గూర్చి 17 అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పందన సెక్షన్ పర్యవేక్షకులు బి. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

యలమంచిలి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : ప్రధాని నరేంద్రమోడీ పిలుపుతో దేశవ్యాప్తంగా చేపట్టిన గాందీజీ సంకల్పయాత్రలో బాగంగా ఉత్తరాంధ్ర ఎమ్ ఎల్ సి మాధవ్ చేపట్టిన గాందీజీ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు (బీజేపీ నాయుడు) అన్నారు .శుక్రవారం స్థానిక బిజెపి కార్యలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ, నదులు ప్రక్షాళన వంటి విషయాలు పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎమ్ ఎల్ సి మాధవ్ చేపట్టిన గాందీజీ సంకల్పయాత్రలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజాన రాజు, మేరుగు కాసుబాబు, పల్లి రాజుబాబు, దేశంశెట్టి కాసుబాబు (మైనర్), కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇళ్ల స్థలాల మంజూరుకు వినతి

మాకవరపాలెం : అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తహశీల్దార్ రాణీఅమ్మాజికి రాచపల్లి మాజీ సర్పంచ్ పెట్ల దొరబాబు వినతిపత్రం అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీకి నిర్ణయం తీసుకోవడంతో స్థలాల కోసం దరఖాస్తులు చేయడం తెలిసిందే. అయితే రాచపల్లి, రామన్నపాలెం నుంచి సుమారు 300 మంది దరఖాస్తులు చేయగా 23 మంది పేర్లే జాబితాలో వచ్చాయి. దీంతో దొరబాబు తహశీల్దార్‌ను కలిశారు. రాచపల్లి రెవెన్యూ పరిధిలో అర్హులు చాలా మంది ఉన్నారన్నారు.

### ఏసీబీ వారు చేస్తున్న దాడులకు నిరసనగా

# సబ్బవరం దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్




సబ్బవరం : రాష్ట్రవ్యాప్తంగా అమలుపరిచిన ఆన్లైన్ దస్తావేజులు తయారీ విధానాన్ని నిరసిస్తూ మరియు కర్నూలు జిల్లాలోని కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో పని చేస్తున్న దస్తావేజు లేఖర్లపై ఏసీపీ వారు చేస్తున్న దాడులకు నిరసనగా దస్తావేజు లేఖరులపై ఏసిబి వారు చేస్తున్న దాడులను ఖండించాలని మండల కేంద్రంలోని సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం దరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం పిలుపుమేరకు శుక్రవారం సబ్బవరం దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన ఆన్లైన్ దస్తావేజు తయారీ విధానంలో దస్తావేజు లేఖరులను భాగస్వామ్యం కల్పించాలని అర్హత కలిగిన దస్తావేజు లేఖర్లకు లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏసీబీ వారు చేస్తున్న దాడులకు వారి సోదాల వల్ల దస్తావేజు లేఖరులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అలాగే అక్రమ కేసులు బనాయిస్తున్నారని డిమాండ్ చేశారు. దీనిని సబ్బవరం దస్తావేజు లేఖరులు ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రత్నాజీ, వాసు, పాలవెల్లి, శ్రీరామ్ మూర్తి, చిరంజీవి, దేముడు, శ్రీనివాసరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దీవిస్ ల్యాబ్ రేటరీస్ సౌజన్యంతో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం



భీమునిపట్నం : జాతీయ రహదారులపై వెళ్లే వాహనదారులకు, పాదచారులకు మరియు సంగివలస లో ఉన్న మూడు కోవెల అమ్మవారి ని దర్శించు కోవడానికి వచ్చే భక్తుల కోసం తాగునీరు కల్పించడం కోసం సంగివలస చెరువు దగ్గర దీవిస్ ల్యాబ్ రేటరీస్ తమ కోర్పరేట్ సామజిక బాద్యత నిదులతో ప్రీ ప్యాబిక్రేట్డ్ ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసామని దీవిస్ ల్యాబ్ రేటరీస్ జనరల్ మేనేజర్ మానవ వనరుల విభాగంఎం.ఎస్.ఎన్. రావు అన్నారు. శుక్రవారం ఆర్ ఓ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది లక్షలు విలుచేసే ఆర్ ఓ ప్లాంట్ ద్వారా ఉచితంగా శుద్ధి చేసిన మంచి నీటిని రోజంతా తాగవచ్చని వీటికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. అలాగే భీమిలి మండలంలో ఆర్ ఓ ప్లాంట్ ఆవశ్యకత ఉన్న ప్రాంతాల్లో నూతనంగా సుజలాం రక్షిత మంచినీటి పధకాలను ప్రారంబించేందుకు యాజమాన్యం ప్రణాళిక రూపొందిస్తుందని త్వరలో భీమిలి మండలం లో ఉన్న అన్ని గ్రామాల్లో శుద్ధి చేసిన మంచి నీటి ని ఫ్రీ గా తాగే విదంగా చూస్తామని అన్నారు. సంగివలస ఆలయ ఈ ఓ పైల. శేఖర్ బాబు మాట్లాడుతూ ఆలయ సమీపం లోని చెరువును ఇప్పటికే అబివృద్ధి చేస్తున్న దీవిస్, పాదచారులకు వాహన దారులకు మంచినీటి వసతికి కల్పించేందుకు ఆర్ ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అబినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అదికారులు టి.రాంబాబు, కోరాడ శ్రీను, దీవిస్ కోర్పరెట్ సామాజిక బాద్యత అధికారి ఇ.ఎస్.నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

### రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రంను సందర్శించిన

# మేఘాలయ రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు



భిమునిపట్నం : మేఘాలయ రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు ఎ.ఎల్ మావ్ లాంగ్ భీమిలి మండలం తిమ్మాపురం లో గల రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రం ను సందర్శిం చారు. అంతకు ముందు ఆనందపురం మండలం లోని,వెల్లంకి పంచాయితీ, బొడ్డపాలెం లో గల ష్రింప్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ప్లాంట్ నందు రొయ్యల శుద్దీకరణ ప్రక్రియ, మార్కెటింగ్ తదితర అంశాలను పరిశీలిం చారు. ఈ పర్యటనలో మేఘాలయ మత్స్య శాఖ సహాయ సంచాలకులు డి.జి లింగ్డో, ఎం.ఎ కాంజులిన్, మేధ అధికార బృందం పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మత్స్య శాఖ అభివృద్ధి అధికారి డాక్టర్ పి.శ్రీనివాసరావు, విశాఖ మత్స్య శాఖ సహాయ సంచాలకులు టి.సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్ విశాఖ పబ్లిక్ లైబ్రరిలో విశాఖ జిల్లా స్థాయిలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు ఘనంగా జరిగాయి. విశాఖ నగరానికి చెందిన పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలను బృందగానంలో ఆలపించి ఆహుతుల మన్ననలను పొందారు. ఈ కార్యక్రమాన్ని నాగార్జున యూనివర్శిటి విశ్రాంత ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్ దాసు, బివిపి జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు రమేష్ చంద్‌జైన్‌లు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. తదుపరి నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ సభా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెంచ్యూరియన్ యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు హాజరైనారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. బాగా చదువుకొని సంస్కారాన్ని పెంపొందించుకొని ఉన్నతమైన విద్యార్థులుగా ఎదగాలన్నారు. భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ చేపడుతున్న దేశభక్తి కార్య క్రమాలను ప్రశంశించారు. బివిపి నగర శాఖ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ సభాధ్యక్షునిగా వ్యవహరించగా గౌరవ అతిధులుగా బివిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.సన్యాసిరాజు (తాతాజి), దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి ఎం.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. నగరానికి చెందిన పలువురు సంగీత ప్రముఖులు బృందగాన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా విజేతలైన విద్యార్థులకు అతిధుల చేతులుమీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్, కోశాధికారి పి.భాస్కరరావు, సంస్థ ప్రతినిధులు సిహెచ్.వి.సత్యనారాయణ, పి.వెంకటేశ్వరరావు, పి.సత్య నారాయణ, డి.సూర్యప్రకాశరావు, పి.కె.లింగేశ్వరరావు అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న లిబరేషన్ డే వేడుక

### అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న పరిపాలనాధికారి శివరాజ్‌మీనా



యానాం : పుదుచ్ఛేరి లిబరేషన్‌డేకు సంబంధించి పరిపాలనాధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నవంబర్ 1వతేదీన ఈ వేడుకను పుదుచ్ఛేరి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలు, శాఖాపరమైన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఘనంగా నిర్వహించేందకు నిర్ణయించారు. ఈ సమావేశంలో శివరాజ్‌మీనా, రచనా సింగ్, భక్తవత్సలం, కాలే సాయినాథ్, చింతా రామజోగి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దాపురంలో గాంధీ సంకల్ప యాత్ర

పెద్దాపురం : భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గాంధీ సంకల్ప యాత్ర పెద్దపురం నియోజక వర్గంలో నేడు అనగా 19 అక్టోబర్ 2019 శనివారం ఉదయం 9 గంటలకు సామర్లకోట రైల్వేసెంటర్ నుండి ప్రారంభమయి పెద్దపురం మున్సిపల్ ఆఫీస్ మార్కెట్ సెంటర్ నుండిదర్గా సెంటర్ పాత పెద్దపురం వరకు పాద యాత్ర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కార్యదర్శి అయ్యాజి వేమా, జిల్లా అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య మరియు రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. సత్య గోపినాద్ దాస్ ఈ కార్యక్రమానికి జిల్లా యాత్ర ప్రముఖ్‌గా వ్యవహరిస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 9 గంట లకు సామర్లకోట సెంటర్ వద్దకుపత్రికా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా వారు వచ్చి కార్యక్రమంలో పాల్గొని మాంద్యమలలో ప్రచారం చేయవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాము.

**దేవీ నవరాత్రులలో భాగంగా 20వవార్డు రామజోగిపేట శ్రీ సాయిదుర్గా ఆటోస్టాండ్ వారి ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మరియు 20వవార్డు ఎక్స్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు. మరియు ఆటోస్టాండ్ సభ్యులు కోన శంకరరావు, కె.కుమార్, వీరుబాబు, ఆనంద్, ప్రసాద్, సాయి , 20వవార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**



# కార్మిక సంఘాలు నాయకుల సమావేశం



భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ యజమాని ప్రతినిధి లలిత మోహన్ ని కార్మికులకు రావాల్సిన మిగతా బకాయిలు నిమిత్తం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ ఆదేశాలు మేరకు శుక్రవారం అవంతీ క్యాంప్ కార్యాలయంకు వచ్చి కార్మిక సంఘాలు నాయకులుతో మాట్లాడారు బోనస్ రాని వాళ్ళు జ్యూట్ మిల్ సెక్యూరిటీ వద్ద ఆపిల్ కేషన్స్ తీసుకోని మరల పెట్టాలని చెప్పారు. అలాగే మారుపేర్లు కార్మికులకు కూడా రెండు అప్పిలికేషన్స్ ఇస్తారని అవి పూర్తి చేసి నాయకుల సంతకాలతో తీసుకుంటామన్నారు. ఈ నెల 25, 26 వ తేదీల్లో నోటీస్ బోర్డ్‌లు పెడతామని ఆ రోజునుండి ఈ పక్రియ మొదలు అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జీరు వెంకటరెడ్డి, చిల్ల వెంకట రమణ, దల్లి అప్పలరెడ్డి, గొండేలు అప్పారావు, కొండపు ఈశ్వరరావు, అల్లు బాబురావు, మద్దిల దేవుళ్ళు, సాడి అచ్చారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు మబుగాం విద్యార్థి



పోలాకి : ఇటీవల ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు మబుగాంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం అభినందించారు. పోలాకి మండలంలోని మబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఫెన్సింగ్ క్రీడాకారులు వివిద స్థాయిలలో పథకాలు సాధించిన జ్యోతి,ఉష,జి.సాయి ప్రదీప్ లను అభినందించారు. వీరిలో జి.సాయి ప్రదీప్ అండర్ -14 సాబర్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి పతకాలు సాధించాలని ఈ సందర్భంగా కృష్ణదాస్ ఆశా భావం వ్యక్తం చేసారు. జాతీయ పోటీలకు వెళ్తున్న సాయి ప్రదీప్‌కి ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై వాసుదేవరావు ,వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.భవానీలు పాల్గొన్నారు.

# చదువుతో పాటు నైతిక విలువలు పెంచుకోవాలి




అనకాపల్లి : విద్యార్థులలో చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె విష్ణు మూర్తి అన్నారు. పట్టణ టౌన్ గర్ల్స్ హైస్కూల్ నందు ఫేస్ 2 ఆనంద వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో ,నవ సమాజ స్థాపన లో గురువుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యను అందించేందుకు క్రీడలు వివిధ కళలు దోహదపడ తాయన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుకు విద్యార్థుల విద్యా బోధన పాటు ఇతర కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం చేయడం వల్ల కూడా ఒత్తిడి పెరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం ఈ వో మాట్లాడుతూ ఆనంద వేదిక వంటి కార్య క్రమాలు ఢిల్లీలో ప్రారంభించారని మంచి ఫలితాలు రావడంతో ఆంధ్రప్రదేశ్లో కూడా కమిషన్ సంధ్యారాణి ప్రవేశపెట్టారన్నారు ఈ కార్యక్రమంలో ఎంఇఓ దివాకర్, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చేపల వ్యాపారం చేసే మహిళలను

# ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి : గంటా నూకరాజు



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు . స్థానిక మత్స్యకారుల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కేట్ లో చేపల వ్యాపారం చేసే మహిళ లను కూడా ప్రభుత్వం ఆర్థికంగా ఆదు కోవాలని కోరారు. సముద్రమే జీవనాధా రంగా బ్రతికే మత్స్యకారుల యొక్క పరిస్థితి రోజురోజుకీ ఇబ్బంది గా ఉందని వాపో యారు. కెమికల్ ప్యాక్టరీలు కారణంగా మత్స్యసంపద నశించ డంతో పాటు వేటలో పడిన చేపలకు సరైన గిట్టుబాటు ధరలులేక మత్స్యకారులు విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీజల్ ధరలు విపరీతంగా పెరగడం, ముడి సరుకులు ధరలు పెరగడం దీనికి తోడు మత్స్య సంపదకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో గంగపుత్రుల జీవనాధారం ప్రశ్నార్థ కంగా ఉంద ని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పై సబ్సిడీ ఇస్తున్నప్పటికి దేనికి సరిపోకపోవడంతో గత ప్రభుత్వాన్ని ఆయిల్ సబ్సిడీ ని పెంచాలని వత్తిడి చేసిన పిదప అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో మత్స్యకారుల యొక్క ఆయిల్ సబ్సిడీని 12.90 పైసలు చేస్తున్నట్లు తీర్మానం చేశారన్నారు. కానీ ఈలోపు ప్రభుత్వం మారిందని, అయితే జగన్ ప్రభుత్వానికి కూడా ఆయిల్ సబ్సిడీపై మత్స్యకారులు పలుసార్లు వినతిపత్రం ఇచ్చారని దీనికనుగుణంగా డీజల్ పై సబ్సిడీ 12.90పైసలు చేస్తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, కానీ ముఖ్యమంత్రి మాట మార్చి ఆయిల్ సబ్సిడీ 9 రూపాయలు చేస్తున్నట్లు ప్రకటించడం చాలా హేయమైన చర్య అని ఆయన అన్నారు.చేపల వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారు కానీ ప్రాణాలకు తెగించి వేటచేసి, దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుకు తనవంతు సహకారం అందిస్తున్న మత్స్యకారుల బ్రతుకులు మాత్రం చెల్లాచెదురుగా ఉన్నాయ ని దయచేసి ముఖ్యమంత్రి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఆటో డ్రైవర్ లకు, క్యాబ్ డ్రైవర్ లకు ప్రతీ సంవత్సరం ఎలా అయితే 10,000 రూపా యలు ఇస్తున్నారో అదే విధంగా మత్స్యకారుల మహిళా వ్యాపారు లకు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గంటా నూక రాజు , మత్స్యకారుల నాయకులు కాసరపు నాగరాజు, చురకల రమణ, కాసరపు ఎల్లాజి, పైడిపల్లి నర్సింగరావు, వాసుపల్లి గరగయ్య, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, వాడ మొదలు రాంబాబు, మట్టా దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల స్పందనకు 17 వినతులు - ఎస్.డి.సి. కె. పద్మలత



విశాఖపట్నం: ఉద్యోగుల స్పందనకు వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పందన పర్యవేక్షకులు నాగరాజుకు స్టీల్ ప్లాంట్ భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. పద్మలత పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగుల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఉద్యోగుల అర్జీలలో బదిలీలు, పదవీ విరమణ చేసినా ఇంత వరకు పెన్షన్ అందలేదని అర్జీలను స్వీకరించారు. అలాగే కంటింజెంట్ ఉద్యోగులు రెగ్యులర్ చేయమని, ఉద్యోగుల ఇంక్రిమెంట్లు, తదితర సమస్యల గూర్చి 17 అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పందన సెక్షన్ పర్యవేక్షకులు బి. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 20న కళాకారుల సమావేశం

విశాఖపట్నం: ఎన్నో ఏళ్ళుగా కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో స్థానిక కళాకారులు-పరిష్కారం ఎక్కడ అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు విశాఖ కళా సంఘాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు, రవీంద్ర భారతి లాంటి కళావేదిక నిర్మాణం, పేద కళాకారులకు పక్కా గృహాలు, వృద్ధ కళాకారులకు పెన్షన్‌లు తదితర అంశాలపై సమావేశం జరుగుతాయని ఈ సమావేశంలో సంగీతం, సాహిత్యం, గానం, నాటకం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం, మిమిక్రీ, మ్యాజిక్, తదితర అంశాలకు చెందిన కళాకారులు, కళా సంఘాల ప్రతినిధులు వారి యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో, కళాకారుల అంశాలకు తగిన ప్రదర్శన ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగులతో హాజరు కావలసినదిగా విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9948445267 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## హింధూ ధర్మం పురాతనమైనది



యలమంచిలి: అన్ని ధర్మాల కంటే హింధూ ధర్మం చాలా పురాతనమైనదని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండలం వెదురు వాడలో ఇంటింటి ధర్మప్రచారం నిర్వహి ంచారు. ముందుగా సుబ్రమణ్యేశ్వ స్వామి అలయం అత్యంత పురాతన మైనదని పురాణాలు, ఉపనిషత్తులు, వేదాలు ద్వారా నిరూపితమైందని రామాయణం, మహాభారతాలు, ఇందుకు నిదర్శనమన్నరు. హింధూ ధర్మని మనం కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల దర్మప్రచారకులు కొల్లి అప్పారావు, ఇందుకూరి తమ్మిరాజు, దూళి అప్పారావు, జయంతి, శితారామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్రామా 2020లో గ్రీన్ ఎనర్జీ సాంకేతికతల ప్రదర్శన




విశాఖపట్నం, : ప్రతి ఒక్కటీ ఎలక్ట్రిక్ కోసం ఒన్ స్టాప్ సొల్యూషన్ అక్టోబర్ 2019 8 ఎలక్రామా 2020 కోసం కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఈ మెగా కార్యక్రమం తమ 30వ సంవత్సరంలో మరో మారు ప్రతిష్టాత్మక మైలురాయిని సృష్టించడానికి సిద్ధమైంది. ఈ సిరీలో మొట్టమొదటి కర్టెన్ రైజర్ అక్టోబర్ 15,2019వ తేదీన బెంగళూరులో రిట్జ్ కార్ల్ టన్ వద్ద జరిగింది. దీనిలో విద్యుత్ పరిశ్రమకు చెందిన 400 మందికి పైగా వాటాదారులు పాల్గొన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా నాలెడ్జ్ షేరింగ్ వేదికగా విద్యుత్ వాహనాలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ - (ఐఓటీ), స్టోరేజీ పరిష్కారాలు మరియు పునరుత్పాదక విద్యుత్ అంశాలను ఎలక్రామా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక విద్యుత్ శాఖ కార్యదర్శి మహేంద్ర జైన్ మాట్లాడుతూ రోజు రోజుకీ విద్యుత్ వినియోగం పెరుగుతుంది. మనముందు అతి పెద్ద సవాలుగా క్లీన్, గ్రీన్ ఎనర్జీ అందించడం నిలుస్తుందన్నారు. ఉత్పత్తి, ట్రాన్స్ మిషన్, పంపిణీ వంటి మూడు విభాగాలలో సమర్థవంతమైన సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి పరిశ్రమ సిద్ధమవుతుందని ఆయన అన్నారు.

## పుస్తకాలతోనే విజ్ఞానం

### వీఎంఆర్డీఏ చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం : పుస్తకాలు చదవడం ద్వారానే విజ్ఞానం పెంపొంధిచుకోవచ్చునని వీఎంఆర్డీఏ చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్ తెలిపారు .శుక్రవారం ఆయన కార్యాలయంలో 20 వ విశాలాంధ్ర పుస్తక మహోత్సవం పోస్టర్ను ఆవిష్కరించారు . అనతరం ఆయన మాట్లాడుతూ పుస్తక ప్రియులకు ఈ పుస్తక మహోత్సవం వరం లాంటిదని , పిల్లలు, పెద్దలు తప్పక సందర్శించి మంచి పుస్తకాలను తీసుకోవాలని కోరారు . నవంబర్ 1 నుండి 24 వ తేదీ వరకు టర్నర్ చౌల్ట్రీ లో జరుగు ఈ పుస్తక మహోత్సవంలో 10 శాతం వరకు ప్రత్యేక తగ్గింపుకూడా పుస్తకాలపై వుందని , ప్రజలంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర రిపోర్టర్ వర్మ, బుక్ హౌస్ మేనేజర్ రాజు , ప్రముఖ రచయత అనంత రావు తదితరులు పోల్గొన్నారు.







## ఈ పండుగ సీజన్ షాపింగ్‌కు బ్రాండ్ ఫ్యాక్టరీలో ఎక్కువ ఖర్చు చేయండి

తిరుపతి : ఈ పండుగ సీజన్ షాపింగలో బ్రాండ్ ఫ్యాక్టరీలో మాత్రమే ఎక్కువ ఖర్చు చేయడానికి సంసిద్ధులు కావాలని బ్రాండ్ ఫ్యాక్టరీ సీఈవో సురేష్ సాధ్వానీ పేర్కొన్నారు. మన చుట్టూ ఉన్న వాతావరణం పండుగ స్ఫూర్తితో నిండిన సంవత్సరంలో మేమూ ఉండటం సంతోషంగా ఉందన్నారు. పండుగలను ప్రత్యేకంగా చేసుకోవడానికి కుటుంబాలు, స్నేహితులు కలిసి వస్తారన్నారు. ఇళ్లను బాగు చేసుకోవడంతో పాటు రుచికరమైన వంటలు, కొత్త బట్టల కోసం షాపింగ్ చేయడం సర్వసాధారణం అన్నారు. పండుగలకు చాలా ఖర్చు పెట్టాల్సి ఉంటుందన్నారు. చాలా పెద్ద షాపింగ్ జాబితా ఉన్నప్పటికీ.. పరిమిత బడ్జెట్లోనే ఇష్టమైన దుస్తులు, కొత్త షూను ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు.

## బాణాసంచా తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం

### 10మందికి గాయాలు...ఇద్దరి పరిస్థితి విషమం

కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా తాళ్ళరేవు మండలం జి.వేమవరం బాణాసంచా తయారీ కేంద్రంలో శుక్రవారం జరిగిన అగ్గి ప్రమాదంలో 10 మంది గాయాలపాలయ్యారని కాకినాడ డిఎస్పీ కె.కుమార్ తెలిపారు. జి.వేమవరంలో ఆజనేయులు అనే అసామి అనుమతి కలిగిన బాణాసంచా తయారీ కేంద్రంనిర్వహిస్తున్నాడని చిచ్చు బుడ్డిలు తయారు చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందాన్నరు.ఈ అగ్ని ప్రమాదంలో ఎర్రమనీడి సత్యం, ఎర్రనీడి బ్రహ్మం,నాగబాబు, సత్య నారాయణ,కృష్ణ మూర్తి,గోవింద రాజు, నాగేశ్వరరావు,లీలా వెంకటేష్, రామకృష్ణ, గోవిందులకు గాయాలు కాగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.క్షతగాత్రులనుకాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు డిఎస్పీ తెలిపారు.

## అజేయుడైన జయరామ్



విశాఖపట్నం : కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్న తరుణంలోనూ దాసన్న పేట , విజయనగరం జిల్లాకు చెందిన శ్రీ ఎన్. జయరామ్ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం మరో ముగ్గురు జీవితాలకు అద్భుతమైన వరమై నిలచింది. ప్రమాదవశాత్తు ప్రాణాలను కోల్పోయిన కొడుకు యొక్క అవయవాలని దానం చేసి తమ కొడుకును మృత్యంజయుడు గా నిలిపినట్టయింది. వివరాల ప్రకారం , డిగ్రీ మొదటి సంవత్సరము చదువుతున్న 19 సంవత్సరాల శ్రీ ఎన్. జయరామ్ ఘోరమైన రోడ్డు ప్రమాదములో తీవ్రముగా గాయాలపాలయి, నగరానికి చెందిన మైక్యూర్ ఆసుపత్రికు ఈ నెల 15 న చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. అప్పటికే తీవ్రమైన గాయాలకు లోనైన శ్రీ జయరామ్ ను సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ టీ. సురేష్ గారు చికిత్సను అందించారు. అత్యధునాతన వైద్యసేవలను అందించినప్పటికీ కోలుకోలేకపోటంతో తేదీ 16 అక్టోబర్ న 'బ్రెయిన్ డెత్' గా ప్రకటించారు. తండ్రి ఎన్. వీ. నారాయణ వృత్తిరీత్యా కార్పెంటర్ గా పనిచేసుకుంటూ తన ఇద్దరి కొడుకులను కష్టాన్ని మరిచి రంగుల కలలతో తనకున్న స్థాయిలో గొప్పగా పోషిస్తూ ఆనందంగా జీవిస్తున్నతరుణములో తన రెండొవ కొడుకు యొక్క మృత్యువార్తతో కుటుంబసభ్యులు , స్నేహితులు కన్నీరు మున్నీరయ్యారు. విషాదం అలుముకున్న ఈ పరిస్థితిల్లో సైతం కుటుంబసభ్యులు శ్రీ జయరామ్ యొక్క అవయవాలను దానం చేయటానికి ముందుకొచ్చి గొప్ప ఆదర్శముగా నిలిచారు. జీవన్ దాన్ ప్రక్రియ ద్వారా శ్రీ జయరామ్ యొక్క కాలేయము , రెండు కిడ్నీలు లను సేకరించి , ఇందులో ఒక కిడ్నీ ను మైక్యూర్ ఆసుపత్రినందు దీర్ఘకాలముగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఒక పేషెంట్ కు సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ పి.శ్రీ రామ్ నవీన్ గారి నేత ృత్వంలో కిడ్నీ మార్పిడిచేసారు. మిగిలిన అవయవాలను జీవన్‌దాన్ ప్రోటోకాల్ ద్వారా తరలించారని మైక్యూర్ ఆసుపత్రి నిర్వాహకులు శ్రీమతి పద్మజ గారు తెలియచేసారు. ఇంతటి గొప్ప మానవత్వాన్ని చాటిన శ్రీ జయరామ్ కుటుంబసభ్యులు చిరస్థాయిగా నిలుస్తారని అందరూ కొనియాడారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు




కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కాకినాడ టూటౌన్ పోలీసు వారిచే పోలీసు విభాగం ప్రజలకు చేస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥బి.ఇ.వి.ఎల్ నాయుడు తెలియ జేశారు. సమాజ క్షేమాన్ని కోరే పవిత్ర బాధ్యత తీసుకుని, జనహితం కోసం ప్రాణాలు పణంగా పెట్టి కర్తవ్య దీక్షలో ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో పోలీసు సేవలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డా॥బి.ఇ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ ఎండనక వాననక రాత్రనక పగలనక శ్రమించి, ప్రజలకు రక్షణ కల్పించి, సమాజసేవలో వీరమరణం పొందిన పోలీసుల త్యాగానికి గుర్తింపే అమరవీరుల సంస్మరణ దినోత్సవం అని, రక్షకభటుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎస్. చిన్నారి మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 21వ తేదీవరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా డైల్ 100, క్లూస్ టీమ్, డాగ్స్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్, రహదారి భద్రత, శక్తి మరియు షీటీమ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ సి.సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు మరియు బ్లూకోట్ కానిస్టేబుల్స్ ఎన్. వెంకన్న, ఎన్. నాగరాజు మరియు ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

## గ్రామసభలో వైఎస్ఆర్ గృహనిర్మాణ పథకానికి అర్హుల ప్రకటన

యలమంచిలి, వైఎస్ఆర్ గృహనిర్మాణ పథకానికి సంబంధించి పట్టణంలోని 18, 19 వార్డుల్లో గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశం ప్రధానంగా లబ్దిదారుల జాబితా ప్రకటన మరియు స్థలం ఉండి ఇల్లు కట్టుకోడానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులకై ప్రకటన కోసం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పట్టణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ అర్హులు ఎవరూ కంగారుపడాల్సిన అవసరం లేదని, లబ్దిదారులు ఎంపికలో ఇంకా కొన్ని లోటుపాట్లు ఉన్నాయని వాటిని సరిచేసి నిజమైన అర్హులతో ఫిబ్రవరి నాటికి అంతిమ లిస్ట్ తయారు చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పట్టా పొందిన అనేకమంది ఇప్పుడు అనర్హులుగా ప్రకటించడం పట్ల మహిళలు ఆవేశానికి లోనయ్యారు. 18 వార్డు కన్వీనర్ పడాల శ్రీను మాట్లాడుతూ ఎవరూ ఆవేశానికి లోను కావొద్దని, మరల దరఖాస్తు చేసుకోవాలని మరియు వాలంటీర్‌లపై ఎటువంటి వత్తిళ్ళు, బెదిరింపులకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ రోజు ప్రకించిన లిస్టులో 18వ వార్డులో 88 మంది, 19వ వార్డులో 71 మంది లబ్ధిదారులను ప్రకటించారు.

## కోర్టుతీర్పును గౌరవించాలి

### సిబిసిఎన్‌సి కోర్ మెంబర్ దౌర్ల జయంత్

కాకినాడ: సిబిసిఎన్‌సి ఆస్తుల విక్రయంలో కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని కోర్ మెంబర్ దౌర్ల జయంత్ విజ్ఞప్తి చేసారు.స్థానిక హోటల్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిబిసిఎన్‌సి అధ్యక్షుడు జెడి.ప్రభాకర్ ,కర్రి రామకృష్ణా రెడ్డికి స్థల విక్రయం సక్రమమేనని కోర్టు తీర్పునిచ్చిందని అన్నారు.స్థలస్వాధీనానికి కోర్టు ద్వారా రామకృష్ణారెడ్డి ప్రయత్నిస్తే సజ్జా సత్యంబాబు,దడాల రమేష్,ఇమ్మానుయేల్ అనువ్యక్తులు కొందరు అమాయక క్రిస్టియన్ సోదరులను రెచ్చగొట్టి అడ్డుకోవడం సహేతుకం కాదన్నారు.కోర్టు ఆదేశాలను పాటించి స్థలాన్ని కొనుగోలుదారునికి స్వాధీన పరచాలని లేనిచో తర్వాత జరుగు పరిణామాలకు బాద్యులవుతారని ఆయన హెచ్చరించారు.క్రైస్తవ సోదరులు అర్థం చేసుకొని వివాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఈకార్యక్రమంలో దళిత నాయకులుకాకిలేటి రవీంద్ర,నందకుమార్,చెల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉదారత చాటుకున్న

# విశాఖ యంపీ ఎంవీవీ..

మత్స్యకారుని కుటుంబానికి రు.10 వేలు ఆర్థిక సహాయం ...

ఆ మొత్తాన్ని వై ఎస్ ఆర్ సిపి నాయకులకు అందజేత



విశాఖపట్నం : విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తన ఉదారతను చాటుకున్నారు. సముద్రంలో వేటకువెళ్లి దురదృష్టవశాత్తు ,పిడుగుపాటుకు గురై గల్లంతైన మత్స్య కారుడు అరిశివిల్లి పాలరాజు కుటుంబానికి రు.10 వేలు ఆర్థికసహాయం అందజేశారు.

ఈ మొత్తాన్ని నగదు రూపంలో 17 వ వార్డు అధ్యక్షులు నీలారెడ్డి, విశాఖ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, తెడ్డు గురునాథరావు , పిళ్ళా దాశరాజు, వాసుపల్లి శ్రీనివాసరావు లకు అందజేశారు. ఆ మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేయమని ఎంపీ చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ ఎంవీవీ గారు,తాజాగా జీవీఎంసీ 17 వ వార్డు పెదజాలారిపేట కు చెందిన కొందరు మత్స్యకారులు నడి సంద్రంలో వారు పిడుగుపాటుకు గురైన విషయం తనకి తెలిసిందన్నారు. ఈ విషయం తెలిసిన తాను ఈ విధంగా తనకు

తోచిన సహాయం చేయడం జరిగిందన్నారు.ఈ విషయాన్ని తమ అధినేత దృష్టికి తీసుకుని వెళ్లి తగు న్యాయం జరిగేట్టు కృషిచేస్తానన్నారు.

# విశాఖ భూ కుంభకోణం దేశంలోనే అతి పెద్ద కుంభకోణం

■ ప్రధాన పాత్రధారి చంద్రబాబు అతని తనయుడు లోకేష్

■ అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్ నాథ్



విశాఖపట్నం : విశాఖ భూ కుంభ కోణంలో ప్రధాన పాత్రధారి చంద్రబాబు అతని తనయుడు లోకేష్ సూత్రధారి అని అనకాపల్లి ఎమ్మెల్యే అమర్‌నాథ్ దుయ్యబట్టారు. విశాఖ నగర పార్టీ కార్యాలయంలో అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అమర్ నాథ్ మాట్లాడుతూ లోకేష్‌కు మాటలు రావు గానీ మూటలు సర్దడం వచ్చునన్నారు. సీట్ నివేదిక బయట పెట్టమని అప్పటి ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీగా డిమాండు చేశాం, కానీ టిడిపి సర్కారు స్పందించ లేదు.. అప్పటి క్యాబినెట్ మంత్రి గంటా కూడా నివేదిక బయట పెట్టమని కోరారు. విశాఖలో టిడిపి కార్యాలయ భవనం కూడా భూ కుంభ కొణమే.. దీనిపై విచారణకు సీట్‌ని ఆశ్రయిస్తాం. వై ఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ధర్మాన ప్రసాద్ పేరున్నట్టు ప్రచారం చేశారు.. నిజంగా ఎవరి పాత్ర వున్నా చర్యలు తప్పవు.

ల్యాండ్ పూలింగ్ పేరిట 600 నుంచి 700 కోట్లు విలువైన భూములు టిడిపి నాయకులు సొంతం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి నాయకుల దోపిడి పై విచారణ జరిపిస్తే తప్పా? టిడిపి విశాఖ యంపీ అభ్యర్థి భరత్ బ్యాంకు సొమ్ము ఎగ్గొట్టే యత్నం చేస్తున్నారని విమర్శించారు.

తాజా సీట్ ముందుకు ప్రజలు రండి.. తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదులు చేయండి అని ఆయన పిలుపునిచ్చారు. విశాఖ భూముల పరిరక్షణకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వున్నారని గుర్తు చేశారు. అందుకే టిడిపి హయాంలో జరిగిన భూ దోపిడిపై విచారణకు సీట్ నియమించినట్లు తెలిపారు. హుద్ హుద్ తుఫాన్ అనంతరం విశాఖలో కీలక రికార్డులు తారుమారు కావడం ఆశ్చర్యం గొలుపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోలా గురువులు, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రొంగలి జగ్గన్నాధం, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి పక్కి దివాకర్, జి రవి రెడ్డి , పేర్ల విజయ్ చంద్ర , సి.ఇ.సి సభ్యులు శ్రీకాంత్ రాజు, పార్టీ ముఖ్య నాయుకులు పిలా ఉమా రాణి , గుంటూరు నరసింహ మూర్తి , సతీష్ వర్మ , రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు అంగ రామ ప్రసాద్ , విశాఖ మరియు అనకాపల్లి పార్లమెంట్ ఎస్. సి కో- ఆర్డినేటర్ ప్రేమ బాబు , రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు పలక రవి, రమాదేవి, నగర అనుబంధ విభాగాల సభ్యులు చొక్కర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

అన్ని రంగాలవారు

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేయాలి

- ఈ ప్రాంతం ఏ ఒక్క కులానికీ సంబంధించినది కాదు
- ఈ ప్రాంత కులాలన్నీ కళింగ సామ్రాజ్యంలో అంతర్భాగమే
- ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఏ ఒక్క కులం వల్లనో, మతం వల్లనో సాధ్యం కాదని, ఈ ప్రాంతంలో నివసించే వారు కుల మతాలకతీతంగా అభివృద్ధిలో భాగస్వాములైననాడే ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధి చెందగలదని, ఇందుకు ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని రంగాల వారు కృషి చేయాలని ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఉన్న కళింగ సామాజిక వర్గానికి చెందిన వివిధ రంగాల అధికారులు, అనధికారులు, కులపెద్దల ఆధ్వర్యంలో సాగరతీరంలో రుషికొండ ఏ1 కన్వెన్షన్ హాల్‌లో స్పీకర్ తమ్మినేని సీతారాంకు ఘనసన్మానం గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ సీతారాం మాట్లాడుతూ కళింగమంటే ఒక కులానికో, ఒక వర్గానికో చెందినది కాదని, పూర్వ కాలంలో కళింగ రాజులు ఈ మహాసామ్రాజ్యాన్ని పరిపాలించారని గుర్తు చేశారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న కాపు, వెలమ, వైశ్య, ఎస్సీ, ఎస్టీ, తదితర కులాలన్నీ కలిపి కళింగ సామ్రాజ్యంలో ఉండేవన్నారు.

ఉద్యమాలకు, కళలకు పుట్టినిల్లయిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి అన్ని రంగాల వారు తమ వంతు విశేష కృషి సలపగలరని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం విద్య, ఆరోగ్య, వ్యవసాయ, వ్యాపార రంగాలలో ముందుండి ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రతీ ఒక్కరూ చేయూతనివ్వాలని ఆయన అన్నారు. ముఖ్యంగా



కళింగ కులస్థులంతా భేదభావం లేకుండా సోదరభావంతో కలిసిమెలసి ఉండాలని ఆయన హితవు పలికారు. కళింగులంతా ఒకో తాటిపై ఉంటూ నిజాయితీగా, నిబద్ధతగా పని చేయాలని సూచించారు. అనంతరం పలువురు కులపెద్దలు స్పీకర్ తమ్మినేని సీతారాంను ఉద్దేశించి మాట్లాడుతూ మీ హితవాక్యాలు సర్వదా శ్రేయోదాయకమంటూ మా వంతుగా ఉత్తరాంధ్ర, కళింగ కుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయగలమని హామీ ఇచ్చారు.

అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాంను వేదపండితుల ఆశీర్వాదాల మధ్య గజమాలతో ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి 4వ జోన్ జెడ్‌సి సింహాచలం, ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పూజారి హరిప్రకాష్, అంబేద్కర్ యూనివర్శిటీ వీసీ కూన రామ్‌జీ, న్యాయమూర్తులు సింగూరు మోహనరావు, దుంపల ధర్మారావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సనపల తిరుపతి రావు, పద్మశ్రీ డా. కూటికుప్పల సూర్యారావు, జివిఎంసి జెడ్‌సి (మధురవాడ) బొడ్డేపల్లి రాము, విజయభాను తెలుగు దిన పత్రిక బ్యూరో చీఫ్ సనపల చిన్నబాబు, డీఎస్పీలు అన్నెపు నరసింహమూర్తి, సూర్యప్రకాశ రావు, దుప్పల రాజేశ్వరరావు, ఎ. పురుషోత్తమరావు, సిహెచ్. పాపారావు, వైకాపా కార్యదర్శి సనపల చంద్రమౌళి, సీనియర్ జర్నలిస్ట్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల స్మృత్యాంజలికి ఉత్సాహంగా 5కె రన్



విశాఖపట్నం: పోలిసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సాగరతీరంలో పోలీసు శాఖ నిర్వహించిన 5కె రను స్థానిక ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, వివిఎమ్ఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. నగర పోలీసు కమిషనర్ ఆర్.కె. మీనా, ఇతర పోలిసు ఉన్నతాధికారులు, వైసీపీ నేతలు కలిసి జాతీయ జెండా రంగుల బెలూన్ లను గాలిలోకి విడిచి పెట్టారు. అనంతరం నగర పోలీసు శాఖ నిర్వహించిన ఐదు కిలోమీటర్ల పరుగును రామకృష్ణ బీచ్ వద్ద నుంచి 5 కిలోమీటర్లు మేర చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ ఏఆర్ సుబ్రహ్మణ్యం, డీసీపీ 1 రంగారెడ్డి, ఏడీసీపీ ట్రాఫిక్ రమేష్ కుమార్ ఏయూ ఉపకులపతి ప్రసాద్ రెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు మళ్ళ విజయప్రసాద్, అక్కరమాని విజయనిర్మల, వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాద్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, యువత తదితరులు 5కె రన్లో ఉత్సహంగా పాల్గొన్నారు.

## డీఎస్పీ కార్యాలయంలో ఓపెన్ హౌజ్

గుడివాడ: పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం గుడివాడలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌజ్‌ను మంత్రి కొడాలి నాని ప్రారంభించారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలను గురించి ఓపెన్ హౌజ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడమనేది మంచి కార్యక్రమమని ఆయన అన్నారు.

# కనీస సౌకర్యాలు కరువైన అరకు బస్ స్టేషన్

బెంచీలు లేక నేల మీద కూర్చున్న ప్రయాణీకులు




అరకులోయ : అరకులోయ ప్రాంతం అంటే దేశ,విదేశాల్లో మంచి పేరుప్రతిష్టలు పొందిన అందమైన అందాల ప్రదేశమని,వెళ్లి ఆ ప్రదేశాన్ని చూసి వద్దామని దేశ,విదేశాల మరియు ఇతర జిల్లా,రాష్ట్రల నుండి పర్యాటకులు తెగ ఎగబడి మరి వస్తుంటారు.అలాంటి అందమైన ఈ అరకులోయ బస్ స్టేషన్ లో ప్రయాణీకుల కోసం కనీస సౌకర్యాలు లేవు.పట్టుమని ఒకేసారి యాభై మంది ప్రయాణీకులు కుర్చోవాలంటే బెంచీలు లేవు,కాస్త ఉన్న రెండుమూడు బేంచిల్లో కొంతమంది కూర్చొంటే కొంతమంది నేల మీద కూర్చోని బస్సు కోసం ఎదురు చూడ వలసి వస్తుందని పలువురు ప్రయాణీకులు అంటున్నారు.ప్రయాణీకులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరైన బాతురుములు లేవు, మెడమీద శుభ్రమైన రూములు లేవు.ఏ బస్సు ఏ వేలకు వస్తుందో పోతుందో కరెక్టుగా చెప్పే మహానుభావుడు లేడని కొంతమంది ఇతర రాష్ట్రాల సందర్శకులు అంటున్నారు.వేలకు వేలు కోట్లు రు.లు ఈ విశాఖ,అరకు రోడ్డు ప్రయాణీకుల ద్వారా ఆర్టీసీ వారికీ ఆదాయం వస్తుంటే సంబందిత ఆర్టీసీ యాజమాన్యం ఈ అరకులోయ బస్సు స్టేషనులో ప్రయాణీకులకు సరైన సౌకర్యాలు కల్పించక పోవడం చాల బాధాకరమైన విషయమని పలువురు ఇతర జిల్లా,రాష్ట్రాల పర్యాటక ప్రయాణీకులు అంటున్నారు.మరి ఈ అరకులోయ బస్ స్టేషను ఎప్పుడు అభివృద్ధి చేస్తారో లేదోనని పలువురి ఇతర జిల్లాల,రాష్ట్రల ప్రయాణీలు అంటున్నారు.




ఖమ్మంలో శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర స్వామివార్లకు

# ఘనంగా పుష్పాభిషేకం

ఖమ్మం: నగరం, బైపాస్‌రోడ్డులోని రాజ్‌పథ్ ఫంక్షన్ హాల్లో వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మీల ఆధ్వర్యంలో విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామివారికి, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర స్వామివారికి కన్నులపండుగగా జరిగిన పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్చకుల వేద మంతోచ్చారణల మధ్య స్వామీజీలకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలుకగా, వద్దిరాజు దంపతులు వందలాదిగా భక్తులు తరలివచ్చి



స్వామివార్ల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, హిందూ ధర్మ ప్రచారయాత్ర తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త, దరువు ఎండీ సీహెచ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com